RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 27 ISSUE NO : 27 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం, జూలై 13, 2025 Sunday, July,13, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగు అంతస్తుల భవనం..

ఢిల్లీలోని సీలంపూర్ ప్రాంతంలో ఉదయం 7 గంటల సమయంలో ఘటన - నలుగురిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది కొనసాగుతున్న సహాయక చర్యలు



**ఢిల్లీ,జూలై,12:** ఢిల్లీలోని సీలంపూర్ ప్రాంతంలో ఈఉదయం నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షించేందుకు సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ముగ్గురు, నలుగురిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద ఇంకా పలువురు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. స్థానికులు కూడా సహాయక కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. భవనం కుప్పకూలినట్టు ఉదయం ఏడు గంటలకు ఫోన్ కాల్ వచ్చినట్టు పోలీసులు తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి

ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ

సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి

రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన



**హైదరాబాద్,జూలై,12:** సమాఖ్య విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం చేపట్టిన, చేపడుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం సహకరించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందితద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. "రాష్ట్రంలో పారిశ్రామికరంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసంపలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఆవలివైపున రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు రేవంత్. ఔటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను ప్రతిపాదించాంమని మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు తెలిపారు. తెలంగాణఅధిక వడ్డీలకు తీసుకున్నరు ణాలపైన ముఖ్యమంత్రి ఆందోళనవ్యక్తం చేశారు. అధిక శాతంవడ్డీల కారణంగా తిరిగి చెల్లింపులు భారంగా మారి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందన్నారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు.. అధిక వడ్డీకి తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కు మార్ సుల్తానియా పాల్గొన్నారు.



## 'నో కామెంట్'

ప్రాథమిక నివేదికపై ఎయిర్ ఇండియా మౌనం..?

**న్యూఢిల్లీ,జూలై,12:** జూన్ 12న అహ్మదాబాద్ సమీపంలో విమానం కూలిపోయి,260 మంది మరణించిన ఘటనపై చురుకుగా దర్యాప్తు సాగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)తన ప్రాథమిక దర్యాప్తు నివేదికను వెలువరించించి. దీనిపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ,ఎయిర్ ఇండియా విమాన ప్రమాద బాధితులకు సంఘీభావం తెలిపింది. బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తామని పేర్కొంది.అలాగే విచారణ ఇంకా కొనసాగుతున్నందున ఇప్పుడే దీనిపై ఎటువంటి కామెంట్ చేయలేమని స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్‌కు ఏఏఐబీ ప్రాథమిక నివేదిక జూలై 12న అందింది. విమాన ప్రమాదం దర్యాప్తులో ఎయిర్ ఇండియా ఏఏఐబీ, ఇతర అధికారులకు నిరంతరం సహకారం అందిస్తోంది. క్యారియర్ నియంత్రణ సంస్థలు,భాగస్వాములకుపలు వివరాలు అందిస్తోంది. ప్రమాదంపై వెలువడిన ప్రాథమిక వివరాలపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ దర్యాప్తు వేగవంతంగా జరుగుతున్నదని, అందుకే దీనిపై ఇప్పుడే ఏమీ వ్యాఖ్యానించబోమని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

# మనపై చైనా వాటర్ బాంబ్



## అరుణాచల్ సీఎం ఖండూ

**న్యూఢిల్లీ,జూలై,12:** బ్రహ్మపుత్రా నది పై చైనా తలపెట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట 'మెడోగ్'భారత్ పాలిట 'నీటి బాంబు'గా మారనుందని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఆందోళన వెలిబుచ్చారు. ఈశాన్యంలోని సరిహద్దు రాష్ట్ర ప్రజలకు, వారి జీవనోపాధికి ఈ ప్రాజెక్టు పెను ముప్పు అవుతుందన్నారు. "ఏ అంతర్జాతీయ జల ఒప్పందాలపైనా సంతకం చేయని చైనా ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఆ డ్యామ్‌ను మనపైకి నీటి బాంబుగా కూడా ఉపయోగించొచ్చు"అని హెచ్చరించారు. దాంతో మెడోగ్ డ్యామ్ మరోసారి చర్చల్లో నిలిచింది.

## కేసీఆర్‌కు పేరొస్తుందనే

# కాళేశ్వరంపై అవాస్తవాలు :హరీశ్




**హైదరాబాద్, జూలై 12:** కాళేశ్వరం కుంగిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే కాళేశ్వరం నీళ్లను ఆపుతున్నారని విమర్శించారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని అన్నారు. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలుచేస్తున్నారని విమర్శించారు. మోటార్లు ఆన్‌చేస్తే వారం రోజుల్లో రంగనా యక్ సాగర్ నిండిపోతుందని చెప్పారు. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నా యని ప్రశ్నించారు.రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగంకావా? అని ప్రశ్నించారు. ఇవేం చూడ కుండా కాళేశ్వరం కూలిపోతుందని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వర ంపై అసెంబ్లీలో చర్చ పెడితే మీరేం చూశారో..మేమేం చేశామో మాట్లాడుకుందామని కాంగ్రెస్‌పార్టీకి సవాల్ విసిరారు. రెండు పిల్లర్ల కు మరమ్మత్తులు చేస్తే ఆరునెలల్లో నీళ్లు ఇవ్వొ చ్చన్నారు.

## విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలను

# అప్పులపాలు చేయకండి

## - సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి



**హైదరాబాద్,జూలై,12:** హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్‌గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్‌నర్సింహ, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్,నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, "మనదేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు,న్యాయ సేవలో ఉన్నవారు 'ఎవరేంచెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం," అన్నారు. విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, "మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీలవల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదు,"అని చెప్పారు.

# రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం గణనీయమైన పురోగతి

## అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు - మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జూలై 12:** రేవంత్ రెడ్డికి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్‌ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. సీఎం పదవిలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దూరదృష్టి, తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోందని, ముఖ్యంగా హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషిని శ్రీధర్ బాబు ప్రశంసించారు.డిజిటల్ తెలంగాణ మిషన్, రీజనల్ రింగ్ రోడ్,హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–, మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో ఆయన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. అలాగే రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం పారదర్శకత,సమానత్వం, ప్రజలసంక్షేమంపై దృష్టి సారించిందని తెలియజేశారు. తెలంగాణ నుంచి చాలా తక్కువ మంద సినీ యాక్టర్ ఉన్నారని.. అందుకే కొత్త వాళ్లను పోత్సహించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పాడ్‌కాస్ట్ విత్ ఎన్టీవీ తెలుగులో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

## వికసిత్ కేరళనే

# బీజేపీ లక్ష్యం.. : షా

**తిరువనంతపురం,జూలై 12:** కేరళ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. రాష్ట్రంలో తమ సీఎం లేకున్నా వికసిత్ కేరళనే బీజేపీ లక్ష్యమని నొక్కి చెప్పారు. తిరువనంతపురంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం మరార్జీ భవన్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. వరుసగా అధికారంలోకి వచ్చిన యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాలుఅవినీతిలో మాత్రమే పాలుపంచుకున్నాయని విమర్శించారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలాంటి దేశ వ్యతిరేక శక్తులకు కేరళను సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఫైర్ అయ్యారు.దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా వికసిత్ భారత్‌సాధ్యం కాదని నొక్కి చెప్పారు. వికసిత్ భారత్‌కు మార్గం వికసిత్ కేరళ ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు.



## ఆదాయం వచ్చే పంటలపై

# దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల

కొత్తగూడెం,జూలై 12: ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్‌ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు.పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైనసహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మలచెప్పారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలనికలెక్టర్‌నుఆదేశించారు.
వనమహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మేనెలలోకురిసిన వర్షాలతోపంట సాగుప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు నేడు విడుదల చేశామన్నారు.



# బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో

- పబ్లిక్ రిలేషన్స్ పై రాష్ట్రస్థాయి సదస్సు
'- 'శాంతి- సామరస్యత పెంపు కోసం పబ్లిక్ రిలేషన్స్"అంశంపై సెమినార్
- హాజరవుతున్న జాతీయ ప్రజా సంబంధ నిపుణులు
- పీఆర్ అభ్యర్థులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ



**హైదరాబాద్, జూలై 12, (తెలంగాణ దిశ) :** బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో "శాంతి సామరస్యత పెంపొందించేందుకు "మానవ సంబంధాలు" అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నారు. బీబీనగర్ సమీపంలోని సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో ఈ నెల 20న ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జాతీయ ప్రజా సంబంధాల నిపుణులు హాజరవుతున్నారు. మానవ సంబంధాలతో పాటు మీడియా, కార్పొరేట్ కమ్యూనికేషన్స్, ప్రకటనలు తదితర రంగాల ఉద్యోగులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనవచ్చునన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. సామాజిక సంస్థలు, వ్యవస్థలు, వ్యక్తుల మధ్య మెరుగైన అవగాహన, ఐక్యత, సామరస్యతలను పెంపొందించడం ద్వారా పీఆర్ రంగం దేశ అభివృద్ధికి బాటలు వేయగలదనే దృక్పథంతో ఈ ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నామని బ్రహ్మా కుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బికె. సరళ తెలిపారు. సమాజంలోని విభిన్న రంగాలు, వివిధ వర్గాల మధ్య స్నేహపూర్వక వాతావరణం సృష్టించి శాంతిని నెల కొల్పటంలో పీఆర్ నిపుణులు కీలక పాత్ర పోషించగలరని, వారికి వృత్తి నైపుణ్యం పెంచేందుకు ఈ సదస్సు చక్కగా ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. సదస్సుకు హాజరయ్యే వారి కోసం సోమాజిగూడ ప్రెస్ క్లబ్, సికింద్రాబాద్ బుద్ధ భవన్ నుంచి జూలై 20న ఉదయం ఏడున్నరకు ప్రత్యేక బస్సు సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పీఆర్ తో పాటు మీడియా, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ తదితర రంగాల ఉద్యోగులు, విద్యార్థులు, అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బికె. రాజ కుమారి, బికె. సునీత వివరించారు. మరిన్ని వివరాలకు 98488 12031, 63015 29398, 90308 42132 నెంబర్లలలో సంప్రదిం చవవ చ్చునని తెలిపారు.

# ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ సమస్యలు పరిష్కరిస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, జూలై 12 (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా వంద అడుగుల రహదారి ప్రవేశ పెట్టే ప్రయత్నాలు నిలిపివేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పు తోవ పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170 మరియు ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని.. అదే విధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్, ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ రెడ్డితో పాటు కమ్యూనిటీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి : ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, జూలై 12, (తెలంగాణ దిశ) :**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుండి సర్వే నెంబరు 186లో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్ రూమ్ వాసులు, రాబోయే రోజులలో డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిజాంపేట కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ కి చెత్త తరలించడానికి కాంట్రాక్టర్ కి కోట్లాది రూపాయలు చెల్లింపులు చేసినట్లు తెలుస్తుందని అన్నారు. ఈ చెల్లింపుల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్ నుండి భారీ మొత్తంలో కమిషన్లు దండుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సమర్శిన పరిష్కరించి ప్రాసెస్ యూనిట్ రూ. 5 కోట్లతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్న చేయకపోవడం వెనక ఉద్దేశం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇక్కడి డంపింగ్ యార్డ్ ను తరలించాలని లేదంటే డంపింగ్ యార్డ్ ప్రాసెస్ యూనిట్ని స్థానిక సర్వే నెంబర్ 284లో ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. గతంలో జరిగిన డంపింగ్ యార్డ్ కాంట్రాక్టర్కు చేసిన చెల్లింపులపై విజిలెన్స్ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ వాసులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# గాజులరామారం చౌరస్తాలో కాంగ్రెస్ అగ్రనేతల చిత్రపటాలకు పాలాభిషేకం





**కుత్బుల్లాపూర్, జూలై 12, (తెలంగాణ దిశ) :**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో తీర్మానంచేసిన సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతల చిత్ర పటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు 125 డివిజన్ గాజుల రామారం చౌరస్తా లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఅనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ లో కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్, జూలై 12, (తెలంగాణ దిశ) :**బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం పొందడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ లో శనివారం ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ప్రగతి నగర్ లోని త్రీ మంకీస్ చౌరస్తాలో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ బీసీల రాజకీయపరమైన హక్కులను కాంగ్రెస్ పార్టీ మాత్రమే పరిరక్షిస్తుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీల ఓట్లు మాత్రం పొందుతూ వారికి రావలసిన రాజకీయపరమైన రిజర్వేషన్లను ఇప్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల కు సంక్షేమ ఫలాలను అందిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్, జీవన్ రెడ్డి, వీరబాబు, లోకనాథ్, ఏవీ రెడ్డి, నారాయణరెడ్డి, బల్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేందర్ యాదవ్, కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, పితాని శ్రీనివాస్, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, హరియానాయక్, రామచందర్ నాయక్, ప్రవీణ్, మల్లికార్జున్, వాసు, మురళి, పాల శ్రీను, మేడ శ్రీనివాస్, రమేష్, నాగరాజు, తులసి దాస్, రవీందర్, రమా, చిరంజీవి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..,
# కాప్రాలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు





**కాప్రా, జూలై 12, (తెలంగాణ దిశ) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు క్యాబినెట్ ఆమోదం తెలపడంతో కాప్రాలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా కాప్రా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజిరెడ్డి, బొజ్జ రాఘవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, నాగ శేషు, పాకాల రాజు, అల్లురయ్య, భూపాల్ రెడ్డి, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, మేఘరాజ్, లింగస్వామి, శివ మేదరి రామలింగం, అనిల్ కుమార్, తాళ్లపల్లి సందీప్ గౌడ్, భద్రగామ నర్సింహా, శ్రీకాంత్ రెడ్డి, చిందం బాల్ నరసింహ, సింగం, నర్సింహా, ఉమా, సాహెబ్, సలీమ్, ఎస్ ఎన్. రావు, పీరా దస్తగిరి, ఎస్ఏ సత్తార్, ఎస్ కె. అక్బర్, సుభాని, మహిళా నాయకురాళ్లు భవాని, సునీత, మాధవి, మీనా, రాధా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి నగర్ అంబీర్ చెరువులో "సేవ్ ది లేక్" కార్యక్రమం





**కుత్బుల్లాపూర్, జూలై 12, (తెలంగాణ దిశ) :**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని అంబీర్ చెరువు లో శనివారం" సేవ్ దిలేక్"కార్యక్రమంలో భాగంగా చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఒరాకిల్ కంపెనీ సంయుక్తాధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఒరాకిల్ వాలంటీర్లు, లైఫ్ ట్రస్ట్ వాలంటీర్లు కలిసి చెరువు గుట్టలు, వాకింగ్ ట్రాక్ చుట్టూ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, కలుపు మొక్కలను తదితర వేస్టేజీని తొలగించి చెరువు పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేశారు. ఈ కార్యక్రమానికి అంబీర్ వాకర్స్ అసోసియేషన్,యూత్ ఫర్ సేవ, ప్రగతినగర్ లేక్ యు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వీటివివో వాలంటరీ సంస్థల నుండి పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. అలాగే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది అందించిన సహకారం తో వాలంటరీలు తమ కార్యక్రమాన్ని శ్రద్ధతో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.ప్రశాంత్, ఒరాకిల్ ప్రతినిధులు, పలువురు ఎన్జీఓ వాలంటీర్లు రాధా, శాస్త్రి, సంజయ్, గోవిందరాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి టెక్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం



**కుత్బుల్లాపూర్, జూలై 12, (తెలంగాణ దిశ) :**సాంకేతిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రగతి నగర్ లోని సుందరయ్య భవనంలోని ప్రగతి టెక్ అకాడమీ విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సాంకేతిక సమస్త ద్వారా వ్యక్తిగత, సామాజిక భవిష్యత్తుకు ఉపయోగపడే టెక్నికల్ కోర్సులను ప్రగతి టెక్ అకాడమీ అందిస్తుందని వివరించారు. ప్రధానంగా కంప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్, సీ లాంగ్వేజ్, జావా, పైతాన్, ఏఐ అండ్ ఎంఎల్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కోర్సుల్లో ఉత్సాహంతులకు తర్ఫీదునిస్తూ సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా డాక్టర్ నరేష్, డేటా సైంటిస్ట్ నరేష్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు నేర్చుకున్న కోర్సులతోపాటు ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో ఉద్యోగంలో గాని వ్యాపారంలో గాని కొంత స్థిరంగా నిలబడాలంటే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర అడ్వాన్స్ నాలెడ్జ్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అతిధులు ఈ సందర్భంగా సూచనలు చేశారు. వివిధ కోర్సుల్లో తర్ఫీదు పొందిన పలువురికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు.

# సంపాదకీయం

## ద్రవ్యోల్బణం బలహీనం

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది.ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారు పేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మోహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించడం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం





**మల్లాపూర్, జూలై 12 (తెలంగాణ దిశ) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తర్వాత తెలపడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. శనివారం మల్లాపూర్, నాచారం, మీర్ పేట్ డివిజన్లకు చెందిన నాయకులు కార్యకర్తలు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్, మీర్ పేట్, నాచారం డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**బాచుపల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యత తీసుకున్న సతీశ్ కుమార్ ను శనివారం మర్యాదపూర్వకంగా తన అనుచరులతో కలిసి మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.**

- కుత్బుల్లాపూర్ (తెలంగాణ దిశ)

# పోలీసు అధికారుల అరెస్ట్‌తో వైకాపాలో గుబులు!

**అమరావతి,తెలంగాణ దిశ:**లిక్కర్ కేసులో రాజ్‌కసిరెడ్డిని సిట్ విచారించింది. ఆయన నుంచి పలు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది.మద్యం మూలాలు తాకుతుండటంతో జగన్ పార్టీలోని కొంతమంది నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే రెడ్‌బుక్ రాజ్యంగం నడిపిస్తున్నారని వైకాపా నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్ట్అయి, ప్రస్తుతం సిట్ విచారణలో ఆయన ఉన్నారు. కసిరెడ్డి రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు తయారు చేస్తున్నారు. అలాగే హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ముంబై నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్ కేసులో ఆంజనేయులను ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. 2024 ఫిబ్రవరి రెండో తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన ఈ కేసులో జత్వానిపై గతంలో ఫిర్యాదు చేసిన కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణాటాటా, డీసీపీ విశాల్ గున్ని, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులపై ఏపీ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పీఎస్ఆర్ ఆంజనేయులపై రిమాండ్ రిపోర్ట్‌ను సీఐడీ అధికారులు తయారు చేస్తున్నారు. ఈ కేసులో కీలకంగా డీసీపీ విశాల్ గున్ని స్టేట్‌మెంట్ మారింది. తనను అప్పటి ఇంటెలిజెన్స్ బాస్ ఆంజనేయులు పిలిస్తేనే సీఎంఓకు వెళ్లానని విశాల్ గున్ని చెప్పారు. తనకు ఫ్లైట్ టిక్కెట్లు కూడా ఆ రోజు సీపీ కార్యాలయంల్లో కొన్నారని విశాల్ గున్ని వివరించారు. ఈ కేసులో కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు ఏపీ హైకోర్ట్ ముందస్తు బెయిల్ ఇచ్చింది.

# సెరినిటిలో ఆకట్టుకున్న పోతరాజులు అమ్మ వార్ల వేషదారణలు







**నాగారం, జూన్ 12, (తెలంగాణ దిశ) :**బోనాల వేడుకలను పురస్కరించుకొని మన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయడం అవసరమని సెరినిటీ హైస్కూల్ ముఖ్య కార్యదర్శి నోముల వసంత అన్నారు. రాంపల్లిలో ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగను పురస్కరించుకొని శనివారం రాంపల్లి సెరినిటి పాఠశాల విద్యార్థులు బోనాల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఇందులో భాగంగా పోతరాజులు, అమ్మ వార్ల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఒళ్లంతా పసుపు, కుంకుమలతో నిండిన పోతరాజులు, చేతిలో కొరడాతో అమ్మవారి ఊరేగింపులో ముందుకు సాగుతారని, వారి విన్యాసాలు, నృత్యాలు చూసి భక్తులు పులకించిపోతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రతిపదార్థం లెనిన్

మనం చరిత్ర చదివేప్పుడు యోధులు, రాజనీతిజ్ఞులు, దేశాధినేతలు, వ్యూహకర్తలు ఇలా రకరకాలుగా చెప్పుకుంటాం. కొందరిని కొన్నింటికి ప్రతీకలుగా అభిమానిస్తాం. అనుసరిస్తాం. కానీ ఇందులో ప్రతి వర్ణనలో ఇమిడిపోయేవారు చాలా అరుదుగా వుంటారు. అలాంటి అరుదైన మహా నేత, నిర్మాత, సిద్ధాంత సూత్రాల సంధాత, విప్లవాల ప్రయోక్త వ్లదిమీర్ ఇల్యీచ్ లెనిన్. యువకుడుగా విద్యార్థిగా అధ్యయనశీలిగా, ఉద్యమ నిర్మాతగా, వ్యూహశిల్పిగా, విప్లవకారు డుగా, అంతిమంగా చరిత్ర అప్పటి వరకూ ఎరగని అరుణారుణ సామ్యవాద మహారాజ్య నిర్మాతగా నిలిచిపోయిన మహనీయుడు లెనిన్. కమ్యూనిస్టు ఉద్యమంలోనూసిద్ధాంత కోవిదులూ,సమర సేనానులు అంటూ కనిపిస్తుంటారు గానీ లెనిన్ ఈ రెండింటి మేలు కలయిక. మార్క్స్, ఎంగెల్సుల విప్లవ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసి, ఆధునీకరించి, అన్వయించి విజయం సాధించడమే గాక విశ్వవ్యాప్తం చేసిన విజ్ఞాన ఖని. విప్లవ మేధ. యోధ. ఈ రోజు ఆయన 155వ జయంతి. 1870 ఏప్రిల్‌లో ఆయన పుట్టారు. లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమనే భావనను తీసుకొచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసుంపన్నం చేసిన ధీశాలి. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామికవర్గ పార్టీ వుండాలని బోధించడమే గాక మిగిలిన పాలక వర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు. దాన్ని ప్రచారంతో ఆ జనంలోకి తీసుకువెళ్లేందుకు ప్రచార సాధనాలు వుండాలని ప్రజాశక్తి వంటి ప్రజా పత్రికల వరవడికి నాంది పలికాడు. ఇందులో ఒక్కొక్కటి చేయడానికే ఒక జీవిత కాలం చాలదు గానీ ఇవన్నీ చేసి యాభయ్యవ పడిలోనే శాశ్వతంగా తుది శ్వాస విడిచిన అమరజీవి లెనిన్. వ్యక్తిగా జారు చక్రవర్తిని అంతం చేయడం కోసం ప్రయత్నించి ఉరికంబం ఎక్కిన అన్నను ఆరాధిస్తూనే ఆ మార్గం సరైంది కాదని తెలుసుకోగలిగిన ప్రతిభావంతుడు. ఉద్యమ సహచరి కృపస్కయాను విప్లవ పథంలో తోడుగా చేసుకున్న ప్రేమికుడు. తన తర్వాత సోషలిజాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం స్టాలిన్ వంటి వారికి బాధ్యతలు అప్పగించి దూరంగా గడిపిన త్యాగశీలి.

'సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ' (1916) అనే తన మహత్తర గ్రంథంలో లెనిన్ తొలిసారిగా 19వ శతాబ్దపు లక్షణాలనుక్రోడీకరించాడు. ఈ దశలో పెట్టుబడిదారీ విధానం గుత్త స్వభావం సంతరించుకుంటుంది. దేశాల ఆర్థిక వ్యవస్థల్లో గుత్త సంస్థలే కీలక పాత్ర వహిస్తాయి. గుత్తాధిపత్యం సామ్రాజ్యవాద దశ మొదటి లక్షణం. సరుకుల ఎగుమతి బదులు పెట్టుబడి ఎగుమతి రెండో లక్షణం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కలగలసిన ఫైనాన్స్ పెట్టుబడి ప్రాబల్యం పెరగడం మూడో లక్షణం. నాలుగో లక్షణం వివిధ దేశాల గుత్త సంస్థలు చేతులు కలిపి గొలుసుకట్టుగా ఏర్పడ్డం. చివరి లక్షణం ఈ క్రమంలో అగ్ర స్థాయి పెట్టుబడిదారీ దేశాలు ప్రపంచ భూభాగాన్ని తమ మధ్య పంచుకోవడం ఆ పంపకాలలో వాటాలు పెంచుకోవడానికి పునర్విభజనకు యుద్ధాలు సృష్టించడం-ఇవీ లెనిన్ వివరించిన అంశాలు. వీటి ఆధారంగా తమ దేశంలో కర్తవ్యాలను వాటిని సాధించే రాజకీయ శక్తిగా కార్మికవర్గ పార్టీని ఆయన అంకురార్పణ చేశాడు. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభంలోనే రష్యా ప్రపంచ విప్లవ శక్తులకు ప్రధాన ప్రేరణ అయింది. 1898లో రష్యన్ సోషల్ డెమోక్ర టిక్



పార్టీ ఏర్పడింది. 1903లో పార్టీ రెండవ మహాసభలో పార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నికలలో లెనిన్ భావాలను బలపరచేవారు అధికంగా ఎన్నికైనారు. అందుకు వ్యతిరేకంగా తప్పుడు సిద్ధాంతాలను బోధించేవారు ఓడిపోయారు. ఈ రెండు వర్గాలను బోల్షివిక్ (మెజారిటీ), మెన్షివిక్ (మైనారిటీ) అన్నారు. 1905డిసెంబర్‌లో కార్మికులు 1905లో రష్యా సైనికుల సాయుధ తిరుగుబాటు చేయగా అది విఫలమైంది. అయినా ఎన్నో గుణపాఠాలు నేర్పింది.

ముఖ్యంగా కార్మికులలో ఐక్యత అవసరాన్ని చెప్పింది. "1905 డ్రెస్ రిహార్సల్ లేకపోతే 1917 అక్టోబర్ విప్లవం అసాధ్యమై వుండేది" అని లెనిన్ అన్నారు. 20వ శతాబ్ది ప్రారంభం నాటికే ప్రపంచ అగ్రరాజ్యాల మధ్య శతృత్వాలు, ఘర్షణలు పరాకాష్టకు చేరుకున్నాయి. సామ్రాజ్యవాదులు కొత్తగా వలసలు ఏర్పరచుకోవడానికి ఎక్కడా భూభాగం అందుబాటులో లేదు. అలాంటి తరుణంలో సంభవించిన వివిధ ఘటనలు ప్రపంచయుద్ధ పరిస్థితికి దారితీశాయి. చివరకు 1914 ఆగస్టు 1న మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. అవకాశవాద కార్మిక నేతలు తమ తమ దేశాలలో పాలకులను బలపర్చే విధానం తీసుకున్నారు. 1914లో నెదర్లాండ్స్‌లో వున్న లెనిన్ కార్మికోద్యమానికి నూతన విప్లవ కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు. ఇది సామ్రాజ్యవాద యుద్ధమంటూ అవకాశవాద పోకడలను ఖండించాడు. సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని పిలుపునిచ్చారు.

అక్టోబర్ 25,26 తేదీల (కొత్త తేదీ నవంబర్ 7) మధ్య తెల్లవారుతుండగా సైనికులు, నావికులు రష్యా చక్రవర్తుల నివాస భవనమైన వింటర్ ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకున్నారు. జార్ చక్రవర్తి కూల్చివేత అనంతరం కూడా లెనిన్ ఓపికతో అనేక వ్యూహాలు అనుసరించారు. అయితే తాత్కాలిక ప్రభుత్వం చేతుల్లో నుంచి సోవియట్లకు అధికారం బదలాయించేందుకు జరిగిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాకే విప్లవం అవసరమైంది. దానిపై పెట్టుకున్న ఆశలు వమ్మయినందువల్లనే ప్రజలు విప్లవాన్ని సంపూర్ణంగా బలపరిచారు. నవంబర్ 7వ తేదీన 2 కోట్ల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం వహించే సోవియట్ల ప్రతినిధులు లెనిన్ నాయకత్వాన నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. సోవియట్ ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటగా శాంతి కోసం విజ్ఞప్తి చేసే డిక్రీ ఆమోదించింది. ప్రజాతంత్రబద్ధమైన న్యాయమైన శాంతి కోసం సంప్రదింపులకు సిద్ధంగా వున్నట్లు యుద్ధంలో పాల్గొనే దేశాలకు తెలియచేసింది. భూస్వాములకు, చర్చిలకు సంబంధించిన పొలాలను, పశుసంపదను ఎలాంటి పరిహారం లేకుండా స్వాధీనం చేసుకునే మరో డిక్రీ, 8 గంటల పనిదినంపై ఇంకో డిక్రీ ఆమోదించింది. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును, విడిపోయే స్వేచ్ఛను గుర్తించే డిక్రీ ఇంకోటి. సోవియట్ రష్యా విప్లవ విజయానంతరం కూడా అనేక అగ్నిపరీక్షలను ఎదుర్కోవలసి వచ్చింది. కూలిపోయిన కెరెన్‌స్కీ ప్రభుత్వం విప్లవ వ్యతిరేక ప్రతీఘాత శక్తులను ఎగదోసింది. వైట్ గార్డులనే పేరిట వారు గ్రామాల్లో చేరి తీవ్ర బీభత్స కాండ సృష్టించారు. వాటన్నిటి మధ్యనా లెనిన్ ఎంతో చాకచక్యంగానూ సిద్ధాంతబద్ధంగానూ సమయోచితమైన ఎత్తుగడలు అనుసరించారు. ఆర్థికాభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాడు. 1918 జులైలో సోవియట్ తొలి రాజ్యాంగం రూపొందింది. కెరెన్‌స్కీ ప్రతీఘాత చర్యలకు మద్దతుగా సామ్రాజ్యవాద శక్తులు రంగంలోకి దిగాయి.

1918 మార్చిలో ఫ్రెంచి, బ్రిటిష్, అమెరికన్ సేనలు రష్యాలో దిగాయి. ఏప్రిల్ 4,8 తేదీలలో జపాన్ అమెరికా సేనలు కూడా ప్రవేశించాయి. ఈ అంతర్గత బాహ్య శత్రువులను భౌతికంగా ఎదుర్కొంటూ లెనిన్ రష్యాను నిలబెట్టారు. సోవియట్ ప్రభుత్వాన్ని గుర్తించకపోగా చుట్టుముట్టి కూలదోసేందుకు కుట్రలు పన్ని సామ్రాజ్యవాదులు ఆ తర్వాత నెమ్మదిగా దిగివచ్చి, ఒప్పందాలు చేసుకున్నారు.

తమ దేశంతోనే ఆగక లెనిన్ ఇండియాతో సహా దేశదేశాల కార్మిక వర్గ పోరాటాలకు ఊతమిచ్చారు. వలసాధిపత్యంపై పోరాడాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రాచ్య దేశాల విశ్వవిద్యాలయంలో భారతీయ విప్లవకారులకు కూడా తర్ఫీదునిచ్చారు. నిజంగా లెనిన్ శ్రామికవర్గ అంతర్జాతీయతను అమలు చేసిన ప్రపంచ నాయకుడు. ఒక వామపక్ష తీవ్రవాది హత్యాప్రయత్నం కారణంగా లెనిన్ తీవ్రంగా గాయపడిన తర్వాత స్టాలిన్ ఆస్థానంలో నాయకత్వం చేపట్టారు. ఆ దశలో కూడా లెనిన్ అధ్యయనం కొనసాగించారు. తన వంతు సలహాలు ఇస్తుండేవారు. చివరకు 1921 జనవరి 21 లెనిన్ కన్నుమూశారు.

ఆయన బహుముఖ ప్రజ్ఞ, అపార అధ్యయనం, నిశితమైన సైద్ధాంతిక రచనలు మరెవరితోనూ పోల్చలేనివి. గోర్బచేవ్ వంటి వారి కారణంగా విచ్ఛిన్న చర్చలు మొదలైనాక లెనిన్ విగ్రహాలనే కూల్చడం యాదృచ్ఛికం కాదు. 1991 ఆగస్టులో సోవియట్ విచ్ఛిన్నత వరకూ దారితీసిన ఆ పరిణామాలు%ా%లెనినిస్టు సూత్రాలను పరిత్యజించిన దాని పర్యవసానాలు తప్ప%ా%మార్క్సిజం, లెనినిజం మౌలికతను వమ్ము చేసేవి కావు. ఆయన చెప్పిన సామ్రాజ్యవాదం, ద్రవ్య పెట్టుబడి విశ్వరూపం దాల్చి ప్రపంచీకరణ పేరిట పెత్తనం చేసి ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయిన తీరు అమెరికా నుంచి ఆంధ్రావనిలో రొయ్యల వ్యాపారం వరకూ కనిపిస్తూనే వుంది. సాంకేతిక సైనిక వ్యవస్థలలో పెద్ద మార్పులు వచ్చాయి. మీడియా స్వరూపం మారింది. వీటిని సవ్యంగా అర్థం చేసుకుని పోరాడితే విప్లవకర శక్తుల పురోగమనానికి దోహదం కలుగుతుంది.

ఆ క్రమంలో ముందువెనకలుంటాయి. మా తప్పులను ఆత్మవిమర్శ చేసుకుంటే శత్రువులు నవ్వొచ్చు గాని మేము మాత్రం అది అవసరమనే భావిస్తాం.తప్పులు జరిగితే దిద్దుకుంటాం అని ఒకటికి నాలుగు సార్లు ఢంకా బజాయించి చెప్పిన లెనిన్ స్ఫూర్తి ఈనాడు మనకు మరింత అవసరం. అవకాశవాద పోకడలపై పోరాటం, ఆశయాల పట్ల అవగాహన, ఆచరణలో అప్రమత్తత ఇదే లెనిన్ మార్గం. ప్రపంచమనే పద్యానికి ప్రతిపదార్థం లెనిన్ అని శ్రీశ్రీ చెప్పిన మాట యథార్థమని తను రాసిన ఏ పంక్తి చదివినా అర్థమవుతుంది.

# 'టిడ్కో' లబ్ధిదారుల ఆశలన్నీ కూటమిపైనే..?



**చిత్తూరు,తెలంగాణ దిశ:** టీడీపీ 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు పట్టణ మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి సంస్థ (టిడ్కో) ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను చేపట్టింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు రకాల గృహ నిర్మాణాలను ప్రారంభించారు. 300 చదరపు అడుగుల గృహానికి లబ్ధిదారుడి వాటా రూ.500 కాగా, 365 చ.అడుగులకు రూ.50 వేలు, అలాగే 430 చ.అడుగులకు రూ.లక్ష డిపాజిట్ చేయాలి. ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి అధికారులు నిర్మాణానికి ముందే వసూలు చేశారు. ప్రతి యూనిట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ రూ.1.50 లక్షల చొప్పున, మొత్తం రూ.3 లక్షలు ఉంటుంది. యూనిట్‌ను బట్టి బ్యాంకు రుణాలూ ఉంటాయి. టీడీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నగర, పురపాలక సంఘాల్లో 17,395 టిడ్కో గృహాలను మంజూరు చేసింది. అప్పట్లోనే లబ్ధిదారుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పునాది దశలో ఉన్న గృహాలను 2020 జూన్‌లోనే రద్దు చేసేసింది. ఇలా ఉమ్మడి జిల్లాలో 6288 గృహాలు రద్దయ్యాయి. తిరుపతిలో 1200, చిత్తూరులో 672, మదనపల్లెలో 1056, శ్రీకాళహస్తిలో 1632, పుంగనూరులో 624, పుత్తూరులో 576, నగరిలో 528 గృహాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వైసీపీ ప్రభుత్వం 6,288 మంది గృహాలను రద్దు చేసినా, వారు చెల్లించిన డిపాజిట్లను మాత్రం వెనక్కి ఇవ్వలేదు. రద్దయిన గృహాల్లో 1360 మంది రూ.500 వంతున చెల్లించిన రూ.6.80 లక్షలు, 2784 మంది రూ.50 వేల చొప్పున చెల్లించిన రూ.13.92 కోట్లు, 2384 మంది రూ.లక్ష చొప్పున చెల్లించిన రూ.23.84 కోట్ల డిపాజిట్లను వెనక్కి ఇవ్వలేదు. మొత్తంగా రూ.37.82 కోట్లు వెనక్కి ఇవ్వాల్సి ఉంది. మాకు ఇళ్లు దక్కలేదు.. డిపాజిట్లూ వెనక్కి ఇవ్వలేదంటూ లబ్ధిదారులు నాలుగేళ్లుగా ఆవేదన చెందుతున్నారు. చిత్తూరు నగరంలోని పూణేపల్లె వద్ద టిడ్కో గృహ సముదాయాల్ని నిర్మించారు. టీడీపీ ప్రభుత్వంలో 70 శాతం పనులు పూర్తయ్యాయి. పునాది దశలో ఉన్న 672 గృహాలను ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన 2832 గృహాల నిర్మాణానికి రూ.140 కోట్లను ఖర్చు చేశారు. గృహ సముదాయంలో రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులూ కల్పించారు. 2020 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. అయినా ఇక్కడ లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయలేదు. నెల రోజుల్లో టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలంటూ ఇటీవల జరిగిన చిత్తూరు నగరపాలక సంస్థ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అధికారులను ఆదేశించారు. రద్దయిన ఇళ్ల లబ్ధిదారులకూ ప్రజాప్రతినిధులు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను గతేడాది అక్టోబరులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.

# క్రీడారంగం పురోగమించేనా?

తిరుపతి : జిల్లా కేంద్రమైన తిరుపతిలో దాదాపు 20 ఎకరాల్లో శ్రీనివాస క్రీడా సముదాయం ఉంది. ఇందులో కార్యాలయం, ఇండోర్ స్టేడియం (షటిల్‌బ్యాడ్మింటన్, జిమ్, యోగా, బాక్సింగ్ క్రీడలకు అనుకూలంగా ఉంది). వెలుపల ఫ్లడ్‌లైట్లతో కూడిన రెండు టెన్నిస కోర్టులు, స్కేటింగ్ రింగ్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్‌నెట్ ప్రాక్టీసు స్థలాలున్నాయి. తాత్కాలిక వసతుల మినహా శాశ్వత, అధునాతన సదుపాయాలు లేవు. అలాగే శ్రీకాళహస్తి, సత్యవేడులలో అరకొర ఏర్పాట్లతో క్రీడా ప్రాంగణాలు మాత్రమే ఉన్నాయి. హాకీ, ఫుట్‌బాల్, రెజ్లింగ్, వాలీబాల్, జోడో, స్విమ్మింగ్, స్కేటింగ్‌లకు మాత్రమే కోచ్‌లున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, జిమ్నాస్టిక్, ఖోఖో, అథ్లెటిక్, క్రికెట్ అంశాలకు శిక్షకులు కరువయ్యారు. దీంతోపాటుగా గ్రౌండ్స్‌మెన్స్, ఆఫీసు అటెండర్లు, స్విమ్మింగ్‌పూల్ లైఫ్‌గార్డ్స్, స్వీపర్లు, వాచ్‌మెన్ లేకుండా క్రీడాప్రాంగణాలు కొనసాగుతుండడం గమనార్హం. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రగిరిలో రూ.2.1కోట్లతో ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం ఏర్పాటైంది. అయితే ప్రభుత్వం మారగానే అర్ధంతరంగా పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ మొండిగోడలతో దర్శనమిస్తోంది. ప్రాంగణం కూడా నిరుపయోగంగా ఉంటోంది. 2022లో తమిళనాడు తరహా జిల్లావ్యాప్తంగా అకాడమీలు, క్రీడా వసతి గృహాల ఏర్పాటు అన్నది ప్రతిపాదనలకే పరిమితమైంది. రూ.52లక్షలతో శ్రీనివాస క్రీడా సముదాయంలో వాణిజ్యసముదాయం నిర్మాణానికి అనుమతులు వచ్చినా నిధులు విడుదల కాలేదు. ఔట్‌డోర్ మైదానాల ఏర్పాటుకు చేసిన ప్రతిపాదన కూడా మరుగున పడిపోయింది. దీంతో డిస్ట్రిక్ట్ అథారిటీ కోచ్‌లు బయట పాఠశాలలు, కళాశాలలో శిక్షణ ఇస్తున్నారు. పే అండ్ ప్లే విధానంతో వసూలైన నగదు కూడా నేరుగా శాప్‌కు చేరడంతో జిల్లా క్రీడాభివృద్ధి కుంటుపడింది.

మూడేళ్ల క్రితం అప్పటి పాలకులు స్వార్థంతో ప్రవేశపెట్టిన ఈ విధానం నిష్ప్రయోజనంగానే మిగిలిపోయింది. జిల్లా నుంచి ఏడాదికి దాదాపు రూ.50లక్షల వరకు శాప్‌ఖాతాలో జమ అవుతున్నా.. అక్కడినుంచి వచ్చే నిధులు మాత్రం రూ.18లక్షలే. దీనివల్లే క్రీడారంగం అభివృద్ధి



చెందలేకపోతోందని పలువురి క్రీడాభిమానుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం. జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో పనిచేస్తున్న కోచ్‌లకు నాలుగు నెలలుగా జీతాలు రాలేదు.

దాంతో వారి కుటుంబ పోషణ భారంగా మారిపోయింది. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా స్కీమ్ ద్వారా ఒకరు, శాప్ కోచ్‌లుగా ముగ్గురు (క్రికెట్, టెన్నిస్, హాకీ), ఔట్ సోర్సింగ్‌లో (జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, హాకీ), పే అండ్ ప్లేలో (వాలీబాల్, స్కేటింగ్, రెజ్లింగ్)మొత్తం డజను మంది కోచ్‌లు శిక్షణ అందిస్తున్నారు. కాగాఖేలో ఇండియా స్కీమ్, శాప్,పే అండ్ ప్లే కోచ్‌లకు మాత్రం నెల నెలా జీతాలు సక్రమంగా అందుతున్నాయి. ఔట్‌సోర్సింగ్ కోచ్‌లకు (ఒక్కొక్కరికి రూ.19,500 చొప్పున) మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన జీతాలు చెల్లించలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కాస్ పరిధిలో ఉండడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని తెలుస్తోంది. ఆప్కాసకు మార్చికే కాలపరిమితి ముగిసిం ది. కొనసాగింపునకు సిఫార్సు చేసినా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో సాధ్యపడలేదు. నూతన ప్రభుత్వం ఏర్పడి గత నెల చివర్లో ఆప్కాస్ సంస్థకు మరో ఏడాది కాలపరిమితి పొడిగింపు లభించింది. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ఇకనైనా తమకు జీతాలు చెల్లించాలని ఆయా కోచ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం..!




**గోదావరిఖని,తెలంగాణ దిశ:** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో నగరపాలిక నిర్వహణ మెరుగు పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్వహణ తీరు మెరుగు పరచుకోకుంటే చర్యలు తప్పవని శనివారం నిర్వహించిన నగరపాలిక సమీక్షలో కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పారిశుద్ధ్య తనిఖీ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నగరపాలక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు ముగ్గురు అధికారులతో పాటు వారికి సహాయకులుగా 12 మంది పారిశుద్ధ్య పర్యవేక్షకులున్నారు. క్షేత్రస్థాయిలో సహాయ పర్యవేక్షకులు మాత్రమే పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపడుతుండగా పర్యవేక్షకులు మాత్రం అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకోవడం మినహా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ మొదలుకొని సేంద్రియ ఎరువు తయారీలో ఒకప్పుడు రామగుండం నగరపాలిక ముందంజలో ఉండగా ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. రహదారుల వెంట చెత్తకుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. నగరపాలక కార్యాలయంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించడంతో సమయపాలన కొంత మెరుగు పడే అవకాశమున్నట్లు పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని కొందరు కార్మికులు ఒకరికి బదులుగా ఒకరు విధులకు వస్తుండగా కొందరు విధులకు రాకుండానే వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు తాజా, మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. నగరపాలక కమిషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వీటిపై దృష్టి సారించి ఇళ్లల్లో పనిచేసేవారిని వెనక్కి పిలిపించడంతో పాటు హాజరులో అక్రమాలను అరికట్టేలా నిరంతరంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టడంతో కొంత మేరకు ప్రయోజనం చేకూరుతోంది. తమకు బిల్లుల చెల్లింపుల్లో సంబంధిత విభాగానికి చెందిన ఉద్యోగులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారంటూ గుత్తేదారులు స్వయంగా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హం. కార్పొరేషన్‌లో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది. నగరంలో సేకరించిన చెత్తను ఎక్కడ పడేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో గోదావరి ఒడ్డున వ్యర్థాలను పడేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా నిర్వహణను మెరుగు పరుస్తాం. నగరంలోని పారిశుద్ధ్య కార్మికులంతా పనులు నిర్వహించాల్సి ందే. బయోమెట్రిక్ యంత్రాలను తెప్పించేందుకు టెండరు పిలిచాం.

# రూ.32 లక్షలకుపైగా ఎరువులు, విత్తనాలు సీజ్



గుంటూరు : వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందాలు విజిలెన్స్ అధికారులతో కలిసి గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల ఉత్పత్తిదారులు, అమ్మకందారుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. గుంటూరు జిల్లాలో 6 విత్తన ఉత్పత్తి, అమ్మకందారుల దుకాణాలు తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారి విక్రయ కేంద్రాల్లో రూ.23.31 లక్షల విలువైన 10.33 క్వింటాళ్ల మిర్చి, పత్తి విత్తనాల విక్రయాలు నిలిపేశారు. నాణ్యతా ప్రమాణాల కోసం 8 మిర్చి విత్తన శాంపిళ్లను సేకరించి, పరీక్షల నిమిత్తం లేబోరేటరీకి పంపించా రు.విత్తన, ఉత్పత్తిదారుల, అమ్మకందారులు మిర్చి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విత్తనాల నిల్వలను స్టాక్ బోర్డులో ప్రకటించాలని, రైతులకు బిల్లులివ్వాలని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీల్లో ఎడిఎ ఓఎస్ఎస్ సునీల్‌కుమార్, కోనసీమ ఎడిఎ కె.నాగేశ్వరరావు, ఎడిఎ బాలాజీనాయక్, సిఐ విజిలెన్స్ ఎం.మాణిక్యరావు, జెడిఎ ఆఫీసు నుండి ఎఒ టెక్నికల్ గౌతమ్, ప్రసన్న పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో పలు విత్తన దుకాణాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి చేపట్టిన తనిఖీల్లో మొదటి బృందం సరైన పత్రాలు లేని రూ.4.77 లక్షల విలువైన విత్తన విక్రయాలను నిలిపేశారు. రెండో బృందం ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, డీలర్ షాపులను తనిఖీ చేసి ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలో సరైన పత్రాలు లేని రూ.1.27 లక్షల బయో ఉత్పత్తులు, పురుగు మందులను సీజ్ చేశారు. విత్తన డీలర్ల దగ్గర సరైన ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.4.08 లక్షల మొక్కజొన్న విత్తనాలను సీజ్ చేశారు. తనిఖీల్లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీమ్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, విజిలెన్స్ ఎస్ఐ రవికుమార్, విజిలెన్స్ ఎస్ఐ రామచంద్రయ్య, నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ, నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్ర బాబు, లైజనింగ్ ఆఫీసర్స్ ఏవో ప్రవీణ్, వరలక్ష్మి, ఏఈఓ బ్రహ్మయ్య, రామిరెడ్డి, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

# టన్నుల కొద్దీ తీసేస్తున్నా కొలిక్కిరాని పూడికతీత



**తెనాలి,తెలంగాణ దిశ:** పట్టణంలోని మురుగు కాల్వల్లో పూడిక తీత పనులు కొనసా గుతున్నాయి. దీర్ఘకాలికంగా పూడికతీతకు నోచని కాల్వల్లో వ్యర్థాల తొలగింపు అధికారులకు సవాలుగానే మారింది. రోజులకు రోజులు కష్టపడుతున్నా కొలిక్కి రావడం లేదు. ప్రధానంగా ముగురు కాల్వల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుండాలి. దానికోసం ప్రత్యేకంగా 40 మంది కార్మికులను పురపాలక సంఘం అదనంగా ఉపయోగిస్తున్నా పూర్తిస్థాయిలో పనులు చేయకపోవటంతోనే ఇప్పుడు సమస్య జటిలమైందని స్థానికులు అంటున్నారు. పైగా ఎక్కడికక్కడ కాల్వలపై శ్లాబ్ తరహాలో బల్లలు, బండలు వేసి సిమెంట్ చేసేశారు. దీంతో వ్యర్థాలు తొలగించేందుకు వీల్లేకుండా పోయింది. ఫలితంగా వర్షం పడితే వీధులన్నీ జలమయం కావటం, వర్షపునీటికి మురుగునీరు తోడై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు. కమిషనర్‌తో పాటు అధికారులతో సమీక్షించి మురుగు కాల్వల ప్రక్షాళనకు ఆదేశించారు. దీనిపై దాదాపు 15 రోజులుగా టౌన్‌ప్లానింగ్ విభాగం కసరత్తు చేస్తోంది. ఎక్కడి కక్కడ సైడు కాల్వలపై శ్లాబుల తరహాలో ఏర్పాటు చేసుకున్న బండలను జెసిబితో తొలగించి టన్నుల కొద్ది వ్యర్థాలను కాల్వల నుంచి వెలికి తీస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.

# బయోగ్యాస్.. నిర్వహణ తుస్!




**వేములవాడ,తెలంగాణ దిశ:** వేములవాడలోని రాజన్న గోశాలలో కోడెల, ఆవులపేడ వృథా పోకుండా విద్యుతుతయారు చేసి గోశాలతోపాటు పక్కనే ఉన్న ఏరియా ఆసుపత్రి అవసరాలకు అందించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. కోడెలు, ఆవులు వందల సంఖ్యలో ఉండటంతో ప్రతి రోజు 25 టన్నుల పేడ సమకూరుతుంది. దీంతో దాదాపు 24 కిలోవాట్లకు పైగా విద్యుత్తు ఉత్పత్తిఅయ్యే అవకాశం ఉండడంతో బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్ నిర్మాణా న్ని చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏడాది క్రితమే ప్లాంట్‌ను ప్రారంభించారు కానీ..ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయో గంగా మారింది. బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్‌లో పేడను మిక్సింగ్ చేసే పరికరం అతి ముఖ్యమైనది. ఇది మరమ్మతుకు గురైనా తగిన మరమ్మతు నిర్వహించకుండా వదిలేశారు. ఫలితంగా రోజుల తరబడి ప్లాంట్ పనిచేయకుండానే ఉంటోంది.దీని మరమ్మతును తమిళనాడులో చేయించా ల్సి ఉండగా.. అధికారులు వేగంగా ఆ దిశగా తగిన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించిన యంత్రంలో సాంకేతికలోపం తలెత్తితే సరిచేయకుండా వదిలేయడం సరికాదని స్థానికు లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకొచ్చి పకడ్బందీ నిర్వహణ చేపట్టాలని కోరుతున్నారు. వేములవాడ మున్సిపల్ అధికారులు రూ.31.60 లక్షలతో తిప్పాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్‌ను ఏర్పాటు చేసి నిర్వహణను దేవస్థానానికి అప్పగించారు. ఈ ప్లాంట్‌కు రోజూ దాదాపు 24 కిలోవాట్లకు పైగా విద్యుత్తును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. ప్లాంట్ ఆ తరువాత ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తి పెరిగింది. దీంతో సమీపంలోని ప్రాంతీయ ఆసుపత్రికి సైతం వినియోగించేందుకు నిర్ణయించారు.

# నేలకు దిగనున్న ఇసుక ధరలు..!



**తిరుపతి,తెలంగాణ దిశ:** గత ఐదేళ్ళుగా నింగికెక్కిన ఇసుక ధరలు రేపటి నుంచీ నేలకు దిగనున్నాయి. ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఇసుకను ఉచితంగా అందజేస్తామన్న హామీకి అనుగుణంగా కొత్త ప్రభుత్వం ఇసుకపై నూతన విధానాన్ని రూపొందించింది. ప్రాథమికంగా స్టాక్ పాయింట్ల నుంచీ ఇసుకను వినియోగదారులకు అందించేందుకు విధి విధానాలను ప్రకటించింది.స్టాక్ పాయింట్ నిర్వహణకు, లోడిం గ్‌కు అయ్యే ఖర్చు వంటి వాటికి మాత్రమే వినియోగదారులు ప్రభుత్వానికి డబ్బు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇది నామమాత్రపు ధరేనని,రవాణా ఖర్చు మాత్రం వినియోగ దారులు భరించాల్సి వుంటుందని ప్రకటించింది. మొత్తం మీద గత ఐదేళ్ళుగా రూ. 5 వేల నుంచీ రూ. 6 వేల వరకూ పలికిన ఇసుక లోడు ధర ఇపుడు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన ఇసుక లభ్యత, స్టాక్ పాయింట్ల వివరాలు, నిర్ణయించిన ధరల వివరాలను కలెక్టర్ వెంకటేశ్వర్ సీఎస్‌కు వివరించారు. జిల్లాలో సోమవారం నుంచీ ఐదు స్టాక్ పాయింట్లు జనానికి అందుబాటులోకి రానున్నాయి. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని సుబ్బానాయుడు కండ్రిగ వద్ద రెండు , పిచ్చాటూరు మండలం ఏకే బీడు వద్ద ఒకటి, దొరవారిసత్రం మండలం మామిళ్ళపాడులో ఒకటి, వెంకటగిరి మండలం మొదులుగుంటలో ఒకటి చొప్పున ఐదు స్టాక్ పాయింట్లను జిల్లా యంత్రాంగం గుర్తించింది. వీటిని సోమవారం నుంచీ తెరవనున్నారు. ఉదయం 6 నుంచీ సాయంత్రం 6 దాకా స్టాక్ పాయింట్లలో ఇసుక బట్వాడా జరుగుతుంది.సుబ్బానాయుడు కండ్రిగ, ఏకే బీడుల్లోని మూడు స్టాక్‌పాయింట్లలో టన్ను ఇసుకకు రూ. 200 చొప్పున ప్రభుత్వానికి చెల్లించాలి. మామిళ్ళపాడు వద్ద రూ. 465 చొప్పున, మొదులుగుంట స్టాక్ పాయింట్‌లో టన్నుకు రూ. 590 వంతున చెల్లించాలి.ఆధార్ కార్డు ప్రాతిపదికగా రోజుకు ఒక వ్యక్తికి గరిష్టంగా 20 టన్నుల ఇసుక మాత్రమే స్టాక్ పాయింట్‌లో కేటాయించనున్నారు. అంటే ట్రాక్టర్ లోడ్ ప్రాతిపదిక తీసుకుంటే రోజుకు ఐదు లోడ్‌ల ఇసుక మాత్రమే ఒకరు పొందడానికి వీలవుతుంది.ఇసుక ధరల చెల్లింపునకు ప్రభుత్వం డీఎంజీ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వెబ్‌సైట్‌లోని క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి డిజిటల్ పేమెంట్(ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే)ద్వారా చెల్లించి స్టాక్ పాయింట్ వద్ద రశీదు చూపిస్తే ముందు వచ్చిన వారికి ముందుగా అన్న ప్రాతిపదికన ఇసుక కేటాయింపులు జరుగుతాయి.ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం కూడా స్థానిక సంస్థలకే జమ కానుంది. జిల్లాలో సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. నాయుడుపేట పరిధిలోని కూచివాడలో సుమారు 5లక్షల క్యూబిక్ మీటర్ల టన్నుల ఇసుక తవ్వకాలకు మైనింగ్ అధికారులు రీచ్‌లను గుర్తించారు. పర్యావరణ అనుమతులు రాగానే ప్రజావసరాలకు కావాల్సిన ఇసుక అందుబాటులోకి రానుంది. గ్రామ పంచాయతీల పరిధిలోని వాగులు వంకల్లో ఇసుక తీత, లోడింగ్ వంటి వాటికి యంత్రాలు వాడకూడదని ప్రభుత్వం సూచించింది. గ్రామప్రజల అవసరాల నిమిత్తం ఇసుకను ఉచితంగా వినియోగించుకోవచ్చు. అయితే ఇసుక వ్యాపారులు ఎవరైనాసరే అక్రమంగా ఇసుక తరలించినా డంపింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని అధికారులు హెచ్చరించారు. దీనిపై పోలీసులు,సెబ్, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టనున్నాయి.

# ప్రభుత్వ ఫైళ్ల దహనం..!

**పుంగనూరు,తెలంగాణ దిశ:** చిత్తూరు జిల్లా పుంగనూరు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా శ్మశానం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ప్రభుత్వ రికార్డులు దహనమయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయానికి చెందిన రికార్డులను సంచిలో వేసుకొని రహస్యంగా కాల్చి బూడి దచేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీడీవో కార్యాలయంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన రికార్డులు చేరిపేయాలనే ఈచర్యకు పాల్పడ్డారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ పాలనలో ఏదైనా అవినీతి, అక్రమాలు జరిగిఉంటే టీడీపీ ప్రభుత్వంలో వెలికి తీస్తారనే భయంతో ఉపాధిహామీ ఇతరశాఖల రికార్డులు కాల్చివేశారా అనే ప్రచారమూ జరుగుతోంది.



# ఉపాధిహామీ పథకం అంతా సక్రమమే..!

**తిరుపతి,తెలంగాణ దిశ:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గత వైకాపా పాలనలో ఇంట్లో ఉన్నా ఎంచక్కా వారి ఖాతాల్లోకి ఉపాధి నిధులు జమయిన దుస్థితి. నేతల ఒత్తిడి తోడు అధికారుల అవినీతితో ప్రజాధనం రూ.కోట్లలో పక్కదారి పట్టింది. సామాజిక తనిఖీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకొనే అధికారులు.. పథకంలో జరిగిన తప్పిదాలను అరకొరగా బయట పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారడం, ప్రజల నుంచి ఫిర్యాదులు అందడం, కూటమి నేతలు గట్టిగా పట్టుబడుతున్న చోటే అవినీతి, అక్రమాలు స్పష్టంగా వెలుగు చూస్తున్నాయి. వారంరోజుల కిందట కేవీబీపురం మండలం కాట్లపల్లి సచివాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో కుమారస్వామి విచారణ చేపట్టారు. వైకాపా మండల కన్వీనర్, వైకాపా ఎంపీపీ స్వగ్రామం కావడంతో ఐదేళ్లలో భారీ అవినీతి చోటుచేసుకుందంటూ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలతోపాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలు, 20 సంవత్సరాల కిందట గ్రామం విడిచిపెట్టి వెళ్లినవారు ఉపాధిహామీ పనులు చేసినట్లు చూపించి ఎంచక్కా నిధులు పక్కదోవ పట్టించారు. ఏడాది కిందట ఇక్కడ సామాజిక తనిఖీలు చేపట్టినా వారికి ఈ అవినీతి బాగోతం కనిపించలేదా అంటూ విచారణకు వెళ్లిన అధికారులను స్థానికులు నిలదీశారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో మరెన్నో..! కేవీబీపురం మండలం ఓళ్లూరు గ్రామంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తున్న లీలావతి అవకతవకలకు పాల్పడినట్లు స్థానిక సర్పంచి సురేష్ కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో ఈనెల 7వ తేదీన ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో కుమారస్వామి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి పీడీకి త్వరలో నివేదిక అందజేయనున్నారు. యర్రావారిపాలెంలో డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ అక్రమాలకే పరాకాష్ఠ.



2023–24లో చేసిన పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు వెల్లడి కావడంతో ఏపీవో ఆరాణి సహా క్షేత్ర సహాయకులు, కార్యాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ ప్రకటించారు. సామాజిక తనిఖీలు.. మమ.. ఉపాధిహామీ పనుల్లో జరిగిన తప్పిదాలపై నిర్వహించే సామాజిక తనిఖీలుమమ అనిపిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో పలుమండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు ఇదే విషయం స్పష్టం చేస్తున్నాయి. స్థానిక వైకాపా నేతల కనుసన్నల్లో నిధులు పక్కదారి పట్టినట్లు నెలరోజులవ్యవధిలో వచ్చిన ఫిర్యాదులే చెబుతున్నాయి. ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవోవంటి అధికారులు సైతం ఐదేళ్లలో వంతపాడినట్లు స్పష్టమవుతోంది. రికవరీలు ఎంత చూపాలో ముందే నిర్దేశించుకోవడం, ఆపైఇంటే చెల్లించడం వంటి చర్యలతో పక్కదోవ పట్టించారు. సామాజిక తనిఖీల్లో ఎక్కడఅవినీతి జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పలు మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నివేదికలు ఇంకా అందలేదు. అవినీతి జరిగినట్లు ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.

# చెత్తకుప్పలు ఇలా.. పారిశుధ్యమెలా?

**పెద్దతిప్పసముద్రం,తెలంగాణ దిశ:**పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వన్నంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోయి పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా తయారై పారిశుధ్యమెరుగునకు పెనుసవాలుగా నిలిచింది. గ్రామాల్లో పడిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి సంపదను సృష్టించే విధానాన్ని 2014–19 సంవత్సరాల మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పటిష్టంగా అమలు చేసింది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా పంచాయతీలకు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మాణాలు చేపట్టి వాటి నిర్వహణల కోసం గ్రీన అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిచే పని చేయించాల్సిన బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించింది. అయితే 2019 సంవత్సరంలో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న డంపింగ్ యార్డులను పట్టించుకోక పోవడంతో డంపింగ్ యార్డులు నిర్వీర్యమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెత్తాచెదారంతోపాటు మురుగు కాలువల్లో సైతం చెత్తతో పేరుకుపోయాయి. కాగా గ్రీన అంబా సిడర్లకు జీతాలు చెల్లించకపోవ డంతో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలు నిరుపయోగంగా మారి పోయాయి. మండల కేంద్రమైన పీటీ ఎంలో ఉన్న డంపింగ్ యార్డు ఉన్నా పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోసి చెత్తకు నిప్పు పెడుతుండడంతో కాలు ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అదే విధంగా బూర్లపల్లె గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికి చెత్తను అందులో వేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రావడంతో ఇకనైనా ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయా గ్రామా ల్లో ఉన్న డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకుని చెత్తనుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పెద్దమండ్యం గ్రామ పంచాయతీలో చెత్త సేక రణ వాహనం మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మూలనపడి ఉంది. ఏడాదిన్నర క్రితం వెళ్లిపోయిన గత వైసీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ భారత పథ కం ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద పెద్దమండ్యం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనం కేటాయించారు. ఆ వాహనాన్ని ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అయితే గత ఒకటన్నర ఏడాది క్రితం ఆ వాహనం మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వాహనాన్ని పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం కదలేదని పరిస్థితి లో ఉంది.

# గ్రామ పంచాయతీలకు జవసత్వాలు



**అమలాపురం,తెలంగాణ దిశ:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి, నిధులను దారి మళ్లించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయించనుండటంతో జవసత్వాలు రానున్నాయి. పంచాయతీల్లో తాగునీటి వనరులకు సంబంధించిన పథకాలు, చెరువులు, పైపులైన్లు, కుళాయిలు ఎక్కడెక్కడ ఎన్ని, ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలన, జియో ట్యాగింగ్ ఇప్పటికే మొదలైంది. గ్రామాల్లో వివిధ రకాల కొళాయి కనెక్షన్లపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ నెల 12 వరకు పల్స్ సర్వే నిర్వహించనున్నారు. నీటి నాణ్యత, పరిశుభ్రత, భూగర్భ జలాలు, నీటి వనరులను పరిశీలించి లబ్ధిదారు పేరిట యాప్‌లో నమోదు చేస్తారు. పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తొమ్మిది అంశాల్లో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. మురుగు కాలువల నిర్వహణ, చెత్త, వ్యర్థాల నిర్మూలన, మురుగు గుంతల పూడ్చివేత, రహదారుల వెంట గడ్డి, తుప్పల తొలగింపు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ వంటివి చేపడతారు. ఎస్‌బీఎం నిధుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన ట్రాక్టర్లు, రిక్షాలు, డస్ట్ బ్లోయర్లు, హైప్రెజర్ క్లీనర్లు, బుష్ కట్టర్లు, ఇన్‌సినరేటర్లు, చెత్త డబ్బాలు ఉన్నాయా, ఏవిధంగా వినియోగిస్తున్నారనే సమాచారం సేకరిస్తారు. ముగ్గు, బ్లీచింగ్ నిల్వలు, వినియోగంపైనా వివరాలు తీసుకుంటారు. ఏదైనా సామగ్రి కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలపైనా ఆరా తీస్తారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తారు. తడి పొడి చెత్తను వేరుచేసేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమిస్తారు. వీరికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు విడుదల చేస్తారు. వెక్టరు బోరన్ యాప్ ద్వారా వ్యాధులకు కారణమైన వాటిపై సర్వే నిర్వహిస్తారు. మురుగు, చెత్తకుప్పలున్న ప్రాంతాలను ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతి శుక్రవారం డ్రైడే రోజు కార్యక్రమం చేపడతారు. ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం డ్రెయిన్లు, తాగునీటి సరఫరాకు వెచ్చించాలి. గతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ట్రెజరీకి వచ్చేవి. ఇప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేస్తే పంచాయతీలకు బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు ప్లాను (జీపీడీపీ) ప్రకారం నిధులు వెచ్చించాలి. అక్టోబరు 2వ తేదీ నాటికి ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తాం. అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి, మిగిలిన వాటితో వర్మీకంపోస్టు తయారు చేస్తాం.

# ఏనుగుల సంచారంతో భయాందోళన



**వంగర,తెలంగాణ దిశ:** మండలం లోని వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఏనుగుల గుంపు సంచరించింది. ఈ గుంపులో ఆరు ఏనుగుల తో పాటు చిన్న ఏనుగు పిల్ల కూడా ఉంది. ఈ ఏనుగులు ఆయా గ్రామాల్లోని మొక్కజొన్న, వరి, కూరగాయ పంటలను నేలమట్టం చేశాయి. దీంతో ఆయా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగర మండలంలోగల వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే తరలించేలా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు గ్రామాల్లో ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాటిని మండలం నుంచి తక్షణమే తరలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా శ్రీహరిపురం, దేవకివాడ, మద్దువలస, మగ్గూరు, సంగాం, ఓనే అగ్రహారం గ్రామాల్లో కూడా పంటలను నాసనం చేశాయని ప్రస్తుతం ఆ పరిస్థితి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోండ్రు ఆదేశించారు. ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# చెత్త వాహనాల్లోనూ నొక్కుడే !

**భీమవరం,తెలంగాణ దిశ:**పట్టణాల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న వాహనాలు మున్సిపాలిటీవి కావు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఏజన్సీ ద్వారా వాహనాలు కేటాయించింది. మున్సిపాలిటీలకు వాహ నాలతో సంబంధం లేదు. ప్రతినెలా ఏజన్సీకి వాయిదా రూపంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఈ విధానాన్ని అమలు చేశారు. అవే వాహనాలు ఇప్పటికీ మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నారు. గతంలో ప్రజా?ధనాన్ని దుర్వినియోగం చేశారు. చెత్త పన్ను వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసేవారు. అక్కడ నుంచి నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోయేవి. ప్రభుత్వమే ఏజన్సీకి సొమ్ములు చెల్లించేది. ఇలా ప్రతినెలా వాయిదాలు చెల్లించేలా ఏజన్సీతో గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని వెనుక పెద్ద కుంభ కోణమే జరిగిందంటూ ఇప్పుడు కూటమి నేతలు అనుమాని స్తున్నారు. లేదంటే త క్కువ ఖరీదుతో లభ్యమయ్యే వాహనాలకు పెద్ద మొత్తంలో ప్రతినెలా వాయిదాలు చెల్లించడమేమిటని కూటమి ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చెత్తపన్ను వసూళ్లను నిలిపివేసింది. దాంతో వాయిదాలు మొత్తం మున్సి పాలిటీలే చెల్లించే పరిస్థితి నెలకొంది. ప్రతినెలా లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడచిన ఆరు నెలల నుంచి బకాయిలు పేరుకు పోయాయి. భీమవరం మున్సిపాలిటీలోనే రూ. 1.20 కోట్లు బకాయి పడ్డారు.

అంత పెద్దమొత్తంలో చెల్లించేందుకు మున్సి పాలిటీ వద్ద నిధులు లేవు. ఎలా చెల్లిస్తామంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. భీమవరం పురపాలక సంఘమే ఇలా ఆలోచిస్తోందంటే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది.

# సహకార సంఘాలకు బకాయిల భారం!



**గుంటూరు,తెలంగాణ దిశ:** గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీ ఎంఎస్), ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్) సేకరించాయి. అయితే వైకాపా ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఆయా ఏజెన్సీలకు కమీషన్ చెల్లించకుండా బకాయి పెట్టింది. 2020–21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి రెండూ రైతుల సంక్షేమ కోసం పనిచేసే సంస్థలు కావడంతో బకాయిలు ఆ సంస్థలకు భారంగా మారాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు ఊపందుకోవడంతో ఎరువులకు డిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులను డీసీఎం ఎస్, పీఏసీఎస్‌లు క్షేత్రస్థాయిలో సమకూర్చుతుంటాయి. వీటిలో గరిష్ఠ చిల్లర ధరకు ఎరువులు విక్రయించడంతో బహిరంగ మార్కెట్‌లో ఎరు వుల ధరలు పెరగకుండా కట్టడి జరుగుతోంది. అయితే గత వైకాపా ప్రభుత్వం మూడేళ్లు కమీషన్ సొమ్ము చెల్లించకుండా బకాయి పెట్టడంతో ఎరువుల కంపెనీలకు సొమ్ములు చెల్లించి ఎరువులు తెప్పించుకోవడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభావం ఎరువుల సరఫరాపై పడుతుందని ఆయా సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్దతు ధరకు ధాన్యం సేకరించే క్రమంలో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు సామగ్రి, ఉద్యోగులు, కూలీలను పెట్టి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల సంస్థకు అప్పగించారు. ఇందుకు క్వింటాకు రూ.32 ధాన్యం సేకరణ చేసిన డీఎసీఎంస్, పీఏసీఎస్‌లకు కమీషన్‌గా చెల్లిస్తారు. ఈ సొమ్మును ధాన్యం సేకరణ ఏడాది లేదా తర్వాత సీజన్ నాటికి చెల్లింపులు పూర్తిచేసేవారు. అయితే 2020–21 నుంచి ఇప్పటివరకు గత వైకాపా ప్రభుత్వం కమీషన్ చెల్లించకుండా బకాయిలు పెడుతూ వచ్చింది. డీసీఎంఎస్‌కు రూ.11.50కోట్లు, పీఏసీఎస్‌లకు రూ.2కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఎప్పటికప్పుడు కమీషన్ సొమ్ము చెల్లించాలని కోరుతున్నా స్పందన ఉండటం లేదు. అయితే డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలు ధాన్యం సేకరణ చేసిన ఏడాదే కమీషన్ సొమ్ముకు సంబంధించి ఆదాయపు పన్ను, ఇతర పన్నులు కలిపి సుమారు 27శాతం వరకు చెల్లించారు.

ఒకవైపు బకాయిలు రాకపోవడం, మరోవైపు ముందస్తు పన్నులు చెల్లించడంతో రెండు విధాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువుల సీజన్ మొదలైనందున వెంటనే బకాయిలు విడుదల చేస్తే కొంత ఊరట లభిస్తుందని కోరుతున్నారు. వైకాపా ప్రభుత్వం చెల్లించకుండా పోయిన బకాయిలు ఇప్పుడు ఆయా సంస్థలకు శాపంగా మారాయి. రైతుకు మేలు చేస్తామని గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం రైతులకు సేవలు అందించే సంస్థలకు బకాయిలు పెట్టి ఆర్థికంగా ఇబ్బందుల్లో నెట్టేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యంలో దళారుల దందా!

**తడ,తెలంగాణ దిశ:**ఒకప్పుడు నెల్లూరు మొలగొలుకులు ఫేమస్. ఆరు నెలల పాటు రైతు శ్రమించి దిగుబడి చేసే ధాన్యం రకమది. దీనిపై అన్నివర్గాల వారు మక్కువ చూపేవారు. తర్వాత సన్నరకాలకు గిరాకి వచ్చింది. అందులో ముఖ్యమైంది బీపీటీ 5224 (బాపట్ల జిలకర) ధాన్యం. ఈ పంట కేవలం 90 రోజుల నుంచి వంద రోజుల్లోపు రైతు చేతికి వస్తుంది. తినేందుకు తియ్యగా.. తృప్తిగా అనిపించే రకం ధాన్యం. ప్రస్తుతం ఈ రకం ధాన్యం ధర పుట్టి రూ.26,450. ఈ రకానికి మార్కెట్లో గిరాకి ఏర్పడింది. ఇటీవల బీపీటీలను పోలిన ఎన్ఎల్ఆర్ 3449 (నెల్లూరు జిలకర)రకంధాన్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ధాన్యం 80 రోజుల్లోనే చేతికొస్తుంది. పైగా ఎటువంటి తెగుళ్లకు ఆస్కారం లేకుండా రైతు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుంది. నాణ్యత అంతంత మాత్రమే. రుచి ఉండక పోవడంతో ఎవరూ ఇష్టపడడం లేదు. ధరల్లో సైతం భారీ వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 5224 పుట్టి ధర రూ.14,950గా ఉంది. అంటే బీపీటీ రకాలకు, ఎన్ఎల్ఆర్ 5224 రకం ధాన్యానికి మధ్య వ్యత్యాసం సుమారు రూ.11,500గా ఉంది. ఇదే దళారులకు, మిల్లర్లకు అవకాశంగా మారింది. బీపీటీ, ఎన్ఎల్ఆర్ రకాలు చూసేందుకు ఒకేలా ఉంటాయి. రైతులకు, మిల్లర్లకు తప్ప అందులో వ్యత్యాసం గుర్తించడం కష్టం. దీనికితోడు ఈ రెండు రకాల ధాన్యాలను ఆడించి బియ్యం చేస్తే ఇక ఎవ్వరూ కనిపెట్టలేరు. ఇదే దళారులకు అనుకూలమైంది. రైతుల



నుంచి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసే దళారులు, మిల్లర్లు కొన్ని ప్రదేశాల్లో ఈ రెండు రకాల ధాన్యాలను కలబోస్తారు. మూడు వంతుల బీజీటీ రకం ధాన్యంలో ఓ వంతు ఎన్ఎల్ఆర్ రకాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఎన్ఎల్ఆర్ రకానికి కూడా బీపీటీ ధాన్యం ధరనే దళారులు వసూలు చేస్తున్నారు. ఈ దందాసూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో భారీ ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

# సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి సవిత


**గోరంట్ల,తెలంగాణ దిశ:**గోరంట్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో పరిష్కరించాల్సి ఉంది. అన్నింటిపైనా దృష్టి సారించి ఒక్కొక్కటి పూర్తి చేస్తామని బీసీ సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా మొదటిసారి గోరంట్ల మండలంలో ఆమె పర్యటించడంతో జనం నీరాజనం పలికారు. మల్లాపల్లిలో ఆపిల్‌పండ్ల గజమాలతో సత్కరించారు. గుమ్మయ్యగారిపల్లి కూడలిలో అంగన్‌వాడీ సిబ్బంది స్వాగతం పలికి మంత్రితో కలిసి కేకు కట్‌చేశారు. కోరేవాండ్లపల్లి ప్రాథమికోన్నత, గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రాతపుస్తకాల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. గౌనివారిపల్లిలో చౌకధరల దుకాణం ప్రారంభించారు. అనంతరం గోరంట్లకు చేరుకుని ఆంజనేయస్వామి కాలనీలో సర్పంచి సరోజబాయి, ఎంపీపీ ప్రమీళ, మాజీ సర్పంచి చంద్రశేఖర్, కార్యదర్శి బాబురావుతో కలిసి సిమెంటు రహదారి, శివాలయం కాలనీలో వెంకటరమణప్ప సొంతనిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారులకు భూమి పూజ చేశారు. పలు కూడళ్లలో ప్రసంగించారు. గోరంట్ల మండల ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైకాపా ప్రగల్భాలను తిప్పికొట్టామన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, మండల నాయకులు ఉత్తమరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, సుబ్రహ్మణ్యం, రఘునాథరెడ్డి, యువశేఖర్, శ్రీనివాసులు, జయచంద్ర, అజ్మతుల్లా, ఉమర్‌ఖాన్, శ్రీధర్, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరపాలక అధికారులపై 'విజిలెన్స్'!


**తిరుపతి,తెలంగాణ దిశ:** తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ మంత్రి నారాయణ ఆదేశించారు. ఆమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి విభాగపు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజాదర్బార్ (ఆర్టీజీ)లో భాగంగా మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. ఈక్రమంలో మంత్రి నారాయణకు తిరుపతి కార్పొరేషన్లోని అవినీతి అధికారుల గుట్టు విప్పాలని మంత్రి లోకేశ్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నారాయణ నిర్ణయం తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో గుబులు పట్టుకుంది. తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవల్‌పమెట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. రూ.4వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్టు అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో తుడా వేయాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పక్కా ప్రణాళికతో తెరపైకి తీసుకొచ్చి స్థలాలు కోల్పోయిన వారి పేర్లతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. అగ్రికల్చర్,




రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధి పొందారు.

వైసీపీ నేతల జేబుల్లోకి దాదాపు రూ.400 కోట్ల వరకు వెళ్లినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగంలో ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలూ ఉన్నాయి. ఇక గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన అధికారులపై కూడా విచారణ జరగనున్నట్టు తెలుస్తోంది.

# బీజేపీ వర్సెస్ టీడీపీ!




**అనంతపురం,తెలంగాణ దిశ:** జేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ నటి మాధవీలత మధ్య మాటల యుద్ధం సాగుతున్న విషయం తెల్సిందే. ఆ యుద్ధం మా ధవీలతపై కేసు నమోదు వరకు దారితీసింది. ఈ విషయం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడ స్పందించారు. మాధవీలతకు మద్దతు పలికిన మంత్రి సత్యకుమార్, జేసీకి ఒకదశలో వార్నింగ్ ఇచ్చారు. అయితే ఉదయం నుండి జేసీ వర్సెస్ మాధవీలత గురించి మీడియా, సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో అయితే అదిగో అరెస్ట్, ఇదిగో అరెస్ట్ అంటూ వదంతు లు వ్యాపిస్తున్నాయి. ఇలా ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. ఇంత జరుగుతుంటే మాధవీలత మాత్రం బాగా నిద్రపోయారట. అదికూడ నిద్ర లేచి చూసేసరికి ఫోన్ నిండా మిస్డ్ కాల్స్ ఉన్నాయట. తన ఫేస్ బుక్ అకౌంట్ ద్వార మాధవీలత స్పందిస్తూ.. తనకు బాగా మైగ్రేన్ తలనొప్పి ఉందని, అందుకు బాగా నిద్రపోయానని ప్రకటించారు. అలాగే తన ఫోన్ కు ఎందరో మీడియా ప్రతినిధులు ఫోన్లు చేశారని, నిద్ర లేచి ఫోన్ చూసి ఖంగుతిన్నట్లు తెలిపారు. వాట్సప్ ఓపెన్ చేసినా కూడ, తన న్యూస్ లే తనకు కనిపిస్తున్నాయని ఇదెక్కడి రాద్ధాంతమంటూ ఆమె తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో దివాకర్ ట్రావెల్స్ కుచెందిన బస్సులు తగలబడటం వెనుక బీజేపీ నేతలున్నారని జేసీప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. డిసెంబర్ 31వ తేదీన మహిళలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే బీజేపీ నేతలు విమర్శలు చేశారని.. అయినా తాను నిర్వహించానని అందుకే బస్సులు తగులబెట్టారన్నారు. ఈ క్రమంలో ఆయన బూతులు అందు కోవడంతో బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడిపత్రిలోని పెన్నా నది ఒడ్డున జేసీ పార్కులో డిసెంబర్ 31న వేడుకలు నిర్వహిం చారు. ఈ పార్కులో నిర్వహించే వేడుకలకు వెళ్లవద్దని మాధవీలత ఓ వీడియో రిలీజ్ చేశారు. అక్కడ మహిళలకు భద్రత లేదని .. జేసీ పార్కు వద్ద గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉంటాయని ఆరోపించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పూర్తి చేసుకుని వెళ్లే సమయంలో మత్తులో వాళ్లు ఏమైనా చేయవచ్చని అన్నారు. మాధవీలత వ్యాఖ్యలపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పట్టణ మహిళలకు అవమానం జరిగేలా మాట్లాడారని అన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాధవీలతపై తాడిపత్రిలో పోలీసు స్టేషన్‌లో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కుంకరి కమలమ్మతో పాటు టీడీపీ మహిళా కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని కోరారు. తేదీన తెల్లవారిజామున జేసీ బస్సులు దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తేల్చారు. కానీ ఇది బీజేపీ నాయకుల పనే అని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. జగనే నయం అని.. జగన్ కేవలం తన బస్సులను సీజ్ చేయించా రని.. కానీ మీరు మాత్రం బస్సులు తగలబెడుతున్నారంటూ బీజేపీ నాయకులపై ఆరోపణలు చేశారు. ఈఘటనపై తాను ఫిర్యాదు చేయనని.. పోలీసులే సుమోటోగా కేసు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కూటమిలో ఉంటూ ఇలా మాట్లాడటం తగదని బీజేపీ నేతలు జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బీజేపీపై జేసీ ప్రబాకర్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదని విమర్శించారు. జేసీ వ్యాపారాలపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయన్నారు. కూటమిలో ఉన్న బీజేపీపై జేసీ ప్రభాకర్‌రెడ్డి అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జేసీ ఆయన వయసుకు తగిన విధంగా నడుచుకోవాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు.

# ఎమ్మెల్యేలకు సర్వే టెన్షన్!

**నెల్లూరు,తెలంగాణ దిశ:** చంద్రబాబు.. సీఎం మాత్రమే కాదు.. ఓసీఈఓ అని చాలా మంది చెబుతూ ఉంటారు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరి పనితీరుపై ఆరా తీస్తూనే ఉంటారు. వారి పనిలో ప్రొగ్రెస్ గురించి నిత్యం తెలుసుకుంటూనే ఉంటారు. ప్రజెంట్ ఆయన టీడీపీ ఎమ్మెల్యేల ఆరు నెలల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్ చేశారు. ప్రజలకు ఎంఖీూ కాల్స్ చేసి ఎమ్మెల్యేలు ఎంత వరకు అందుబాటులో ఉంటున్నారో తెలుసుకుంటున్నారు. పనితీరు బాగుంటే ఒకటి .. పర్వాలేదు అనిపిస్తే రెండు .. బాగోకపోతే మూడు ప్రెస్ చెయ్యాలని కోరుతూ ప్రజలకు కాల్స్ వెళ్తున్నాయి.పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి ఈ సర్వే మొదలైంది. గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు. నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాబులో ఉండాల్సిందేనని అన్నారు. గతంలో టికెట్ ఇచ్చే సమయంలోనే చంద్రబాబు ఈ కాల్స్ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇప్పుడు ప్రజల నుంచి, కార్యకర్తల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీంతో సర్వేల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయో అని ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. 6 నెలల్లో మీ శాఖల పురోగతిపై మీరు రిపోర్టు ఇస్తారా? మీ రిపోర్టులు నన్నే ఇవ్వమంటారా? ఇప్పటికే చాలా సార్లు అడిగా.. అయినా మార్పు రాలేదు.. పని తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు.. ఇవి నిన్న కేబినెట్ మీటింగ్‌లో మంత్రులపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.మంత్రుల పనితీరు సరిగా లేదని సీఎం ప్రధాన ఆరోపణ. పనిలో వేగం పెంచాలని.. లేదంటే జరగబోయే పరిణామాలకు తనను బాధ్యుడిని చేయొద్దని చెప్పేశారు సీఎం. పనితీరు సరిగా లేదన్నది ఒక కారణమైతే.. ఆరునెలల పనితీరుపై నివేదికలు ఇవ్వకపోవడం చంద్రబాబు కోపానికి మరో కారణం.పలుసార్లు నివేదికలు కోరినా.. రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ తప్పా మరెవ్వరూ ఇవ్వలేదు. దీంతో ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సహించేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరి పని తీరును తాను గమనిస్తు న్నానని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని గంటలు పని చేస్తున్నారు? ఎంత వరకు సమీక్షలు నిర్వహిస్తున్నారు? సంబంధిత శాఖల్లో ఫైల్స్ ఎంత త్వరగా మూవ్ అవుతున్నాయో తన దగ్గర లెక్కలు ఉన్నాయని చెప్పారు సీఎం.సంబంధిత శాఖల్లో అధికారులు పనితీరు కూడా మంత్రుల బాధ్యతేనని సీఎం స్పష్టం చేశారు. ఎవరి పని తీరుపై వాళ్లు నివేదికలు ఇవ్వకపోతే.. తానే అందరి రిపోర్టులు బయట పెడతానని ఆయన చెప్పారు. అయితే.. మిగిలిన వారి సంగతి పక్కన పెడితే..ఆరు నెలల నివేదికలను మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఇవ్వకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది.

# రైల్వే జోన్ డీపీఆర్ పై రాని క్లారిటీ..!




**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** ఉత్తరాంధ్రలోని విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై ఇంకా స్పష్టత రావడం లేదు. ప్రతిసారి రైల్వే జోన్ అంటూ ఏదో ఒక అప్‌డేట్ వస్తుంది, కానీ కనీసం శంకుస్థాపన కూడా జరగలేదు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక గతంలోనే సిద్ధం చేసినా ఇంకా ఆమోదం రాకపోవడం హాట్ టాపిక్ అవుతోంది. అసలే ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటన ఫిక్స్ అని, ఆయన రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారన్న ప్రచారం స్థానికంగా ఊపందుకుం ది.తీరాచూస్తే డీపీఆర్‌కు ఆమోదం రాకుండా, శంకుస్థాపన జరు గుతుందా.. ఇంతకీ ప్రధాని మోదీ వస్తారా లేదా కొత్త టెన్షన్ మొదలైంది. 8న ప్రధాని మోదీ ఏపీ పర్యటనరకు రానున్నారని, విశాఖ రైల్వే జోన్ పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రచారం జరుగుతోంది. కానీ రియాలిటీకి వస్తే ముందు డీపీఆర్‌పై ఎటూ తేలలేదు.విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుపై కేంద్రం ఫిబ్రవరి 201 9లోనే ప్రకటింటించి. అదే ఏడాది డీపీఆర్ ను కూడా రూపొందిం చారు. రైల్వే జోన్ స్వరూపాన్ని చూపించే డీపీఆర్ మాత్రం ఇంకా ఆమోదం పొందలేదు. గతంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కేంద్రం సిద్ధంగా ఉందని, అప్పటి వైసీపీ ప్రభుత్వం భూములు కేటాయించి ఇవ్వలేదని పేర్కొనడం రాజకీయంగా సంచలనం రేపింది. గతంలో ఆరిలోవ ప్రాంతంలో రైల్వే శాఖకు చెందిన 53 ఎకరాల్లో దక్షిణ కోస్తా రైల్వేజోన్ భవనానికి ప్రతిపాదనలు పంపినా కేంద్రం అందుకు ఆమోదించలేదన్న వాదన ఉంది. విశాఖ జోన్ లో వాల్తేరు డివిజన్ ఉంటుందా, లేదా అని క్లారిటీ రావాల్సి ఉంది.2022లో జోన్ ప్రధాన కార్యాలయ భవనం నిర్మాణానికి డీఆర్ఎం ఆఫీస్ ఎదురుగా ఉన్న వైర్ లెస్ కాలనీ ఎంపికైంది. మొత్తం 13 ఎకరాల్లో 8 ఎకరాలలో హెడ్ క్వార్టర్స్ డిజైన్లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆమోదించారు. అంతా ఓకే అనుకునే లోపు 2022 నవంబర్ 12న ప్రధాని మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేయాల్సి ఉండగా.. చివరి నిమిషంలో ఆగిపోయింది.దక్షిణ కోస్తా రైల్వే జోన్ తో పాటు వాల్తేరు డివిజన్ లో కొంత భాగం, ఈస్ట్ కోస్ట్ లోని కొంత భాగంతో కొత్తగా రాయగడ డివిజన్ ను ప్రకటించారు. రైల్వే జోన్ కోసం రూ.106కోట్లు ప్రకటించగా.. రాయగడకు మాత్రం రూ.70కోట్లు మంజూరైంది. వాల్తేరు రైల్వే డివిజన్ ను విజయవాడ డివిజన్ లో కలిపి మొత్తం రూట్లు, లైన్లు ఖరారు చేశారు. రాయగడ డివిజన్ లైన్లు ఇప్పటికే ఖరారైనట్టు సమాచారం. ప్రధాని మోదీ వర్చువల్‌గా రాయగడ డివిజన్ కు శంకుస్థాపన చేయనున్నారని వినిపిస్తోంది. జనవరి 8న ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు రానున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే అధికారులను ఆదేశించారు. విశాఖ రైల్వే జోన్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే ఏపీకి సంబంధించి ఏమైనా ప్రకటన చేస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం

కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు.. చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈకార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది.

ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదంబూడిద కుప్పగా మార్చింది. ఈదృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్.. 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండలదగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/శీతాకాలపు పట్టులో, అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలుకాలిపోయాయి, హృద యాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో... ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు,క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది.

## మునుపటి ఛరిష్మా
# మళ్లీ వచ్చేనా..?

**హైదరాబాద,తెలంగాణ దిశ:** బిఆర్ఎస్ బిసినినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసు రుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటా నంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆ ర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది.ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా.. ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థా యిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లుపెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్‌ను,లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది.

# రూ.15 వేల కోసం మూడేళ్ల చాకిరీ!



రూ.15వేల అప్పుతీర్చడం కోసం ఈబడుగు జీవులుమూడేళ్ళ వెట్టి చాకిరీ చేశారు. కళ్లముందే కన్నబిడ్డలు చనిపోతే, పనిచేసే చోటికికాస్తంత దూరాన,మట్టిలో పాతేయమన్నాడు యజమాని. తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూలు జిల్లా గుంపనపల్లిలో దాసరి వీరయ్య, జ్యోతికి జరిగిందీ విషాదం.మొన్న నవంబరులో వీరివెట్టికి కాలంతీరి,ఈ విషయం వెలుగుచూసింది. ఇంతటి దారుణమైన పరిస్థితు లు అనుభవించిన ఈ జంట ఇప్పుడు రోజు కూలికి వెళుతున్నారు. తమ పెద్ద బిడ్డ నాలుగేళ్ల చిన్నారిని భుజాన వేసుకుని పనికెళ్తున్న వీళ్లుతాము పడ్డ కష్టాలను ఆవేదనతో వివరిస్తున్నారు. చెంచు తెగకు చెందిన వీరయ్య, జ్యోతి చంద్య నాయక్ ముదావత్ పొలంలో మూడేళ్ల క్రితం పనికి వచ్చారు. పొలం యజమాని దగ్గరతీసుకున్న రూ.15వేలు అప్పుతీర్చడం కోసంఈపనికి కు దిరారు. రెండు నెలలు, రెండేళ్లు, నాలుగేళ్ల వయసున్న బిడ్డలతో పనికి వచ్చిన ఈకుటుంబం పట్ల యజమాని ఎప్పుడూ దయ చూపలేదు. తను పడ్డ కష్టాల గురించి వీరయ్య ఇలా చెబుతున్నాడు. 'చిన్న బిడ్డలిద్దరికీ జ్వరం వచ్చింది, కామెర్లు సోకాయి. ఆస్పత్రికి వెళ్దామంటే మా చేతిలో చిల్లిగవ్వ లేదు. యజమానిని ఎన్నిసార్లు అడిగినా డబ్బు ఇవ్వలేదు. 'రేపు, మాపు' అంటూ కాలయాపన చేశాడు. చూస్తుండగానే బిడ్డలిద్దరూ మా కళ్లెదుటే చనిపోయారు. మేంపని చేస్తున్న పొలానికి కాస్తంత దూరంలోనే ఇద్దరినీ మట్టిలో కలిపేశాం' అని వీరయ్య ఏడుస్తూ చెబుతుంటే జ్యోతి అచేతనంగా శూన్యంలోకి చూస్తూ ఉంది.

**చెప్పులతో కొట్టేవారు:** రేషన్ బియ్యం కొనుక్కునేందుకు యజమాని అనుమతి ఇచ్చేవాడు. కానీ కూరగాయలకు డబ్బులు ఇవ్వకుండా వేధించేవాడు. పాడైపోయిన,ఎండిపోయిన కూరగాయలు తీసుకొచ్చి వాటితోనే వంట చేసుకోమనేవారు. ఈ మూడేళ్లపాటు ఒక్క జత బట్టలతోనే కాలం గడిపాను. ఎప్పుడైనా డబ్బులు కావాలని అడిగితే చెప్పులతో కొట్టేవారు. ముఖం మీద, వీపు మీద, ఎక్కడ పడితే అక్కడ అదేపనిగా బాదేవారు. ఈ అవమానాలన్నీ రూ.15 వేలు అప్పు తీర్చేందుకే పడ్డాం' అని వీరయ్య తను పడ్డ వేదనను వివరించాడు. జ్యోతి, వీరయ్య ఈపనికి రాకముందే, జ్యోతి తల్లిదండ్రులు ఈ పొలంలో వెట్టి చేస్తున్నారు. జ్యోతి తండ్రి చనిపోయేంతవరకు అక్కడే పనిచేశాడు. తల్లి ఇంకా అక్కడే పనిచేస్తోంది. పొలంలో మనుషులు తక్కువైన ముదావత్, వీరయ్య పనిచేస్తున్న పొలం యజమానితో ఒప్పందం చేసుకున్నాడు.

అతని దగ్గర వీరయ్య చేసిన అప్పు తీర్చేసి, అక్కడ నుండి తన పొలానికి వీళ్లని తీసుకొచ్చాడు. ఈమొత్తం వ్యవహారం వీరయ్య, జ్యోతికి చివరివ రకు తెలియదు. ముదావత్ పొలానికి వచ్చాక వీరయ్య పిచికారీ చేసే పని, జ్యోతి పత్తి తీయడం, కలుపు తీయడం చేశారు. కరెంటు సౌకర్యం లేని, ఒక్క మనిషికి సరిపోయే గదిలో ముగ్గురు పిల్లలతో ఈ జంట మూడేళ్లు గడిపింది.

విశ్రాంతి లేకుండా పనిచేశాం: ఎక్కువ పనిగంటలు చేసినా యజమానికిఅసలు కనికరం ఉండేది కాదు. ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసటతో నిద్ర లేవడం ఆలస్యమైనా తన్ని లేపేవారు. 'ఇప్పటిదాకా పడుకుంటారా' అని నోటికొచ్చినట్లు తిట్టేవారు. కొట్టేవారు, చేతిలో ఏదిఉంటే దాంతో బాదేవారు. చాలాదయనీయ పరిస్థితులు అనుభవించాం. పండక్కి ఊరు వెళ్లాలన్నా తక్కువ రోజుల సమయమే ఇచ్చేవారు' అని ఆ బాధను గుర్తు చేసుకున్నాడు వీరయ్య. వెట్టి నుండిబయటికి వచ్చిన ఈజంటని స్థానిక స్వచ్ఛంద సంస్థ కలిసింది. దానిచొరవతో ఈవిషయం మరో సంస్థ ఫౌండేషన్ ఫర్ సస్టైన్బుల్ డెవలప్‌మెంట్ (ఎఫ్ఎస్‌డి) దృష్టికి చేరింది. 'ఇంత తక్కువ మొత్తానికి ఇంత కాలం పనిచేయడం, ఇన్ని కష్టాలు పడడం తెలిసి చాలా ఆశ్చర్యపోయాం. వ్యవసాయ కూలీలకు ఇచ్చే వేతనం ఇచ్చినా ఈ అప్పు 15 రోజుల్లో తీరిపోతుంది' అని ఎఫ్ఎస్‌డి సభ్యులు మహేష్ చెబుతున్నారు. వీళ్ల చొరవతో ఈ విషయం జిల్లా మెజిస్ట్రేట్ వద్దకు వెళ్లింది. వీరయ్య దంపతులకు పరిహారం అందేలా చూస్తామని సంస్థ నిర్వాహకులు చెబుతున్నారు.

# ‘ఆ’ సమస్యపై బహిరంగ చర్చ అవసరం..!

కొన్ని విషయాలు చాలా చిన్నవిగా కనిపిస్తాయి. కానీ ఆరోగ్య పరంగా వాటి పరిణామాలు మాత్రం చాలా తీవ్రంగా ఉంటాయి. ముఖ్యంగా మహిళల విషయంలో ఇవి చాలా ప్రభావం చూపిస్తుంటాయి. అలా పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అంతంతమాత్రమే ఉన్నచోట వారు పడే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇటీవల రైల్వే బోర్డుకు మహిళా లోకో పైలట్లు రాసిన లేఖలో ఇది స్పష్టమైంది. ‘పేలవమైన పని పరిస్థితులు తమ ఆరోగ్యానికి హాని కలిగించాయని, సరైన మరుగుదొడ్లు లేక యుటిఐ, గర్భస్రావాలకు కూడా కారణమయ్యాయ’ని ఆ ఉద్యోగినులు ఆవేదనతో రాసిన లేఖ చర్చకు దారితీసే అంశం. తాము ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి ఎదురైన అనుభవాలు వారి మాటల్లోనే తెలుసుకుందాం.

మీనా (పేరు మార్చబడింది) మధ్యప్రదేశ్ వాసి. అసిస్టెంట్ లోకోపైలట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. 2021 మే నెలలో విధుల్లో ఉండగానే ఆమెకు పొట్టకింద భాగంలో విపరీతమైన నొప్పి వచ్చింది. మొదట్లో అది మామూలు గ్యాస్ నొప్పని ఆమె అశ్రద్ధ చేసింది. అంతకుముందు చాలాసార్లు తను ఆ నొప్పిని భరించింది. కానీ ఈసారి అలా లేదు. దీంతో డాక్టరుని కలిసింది. అక్కడ ఆమెకి ఓ చేదు నిజం తెలిసింది. ‘డాక్టర్లు మొదట నాకు పెయిన్‌కిల్లర్‌లు ఇచ్చారు. అయితే సోనోగ్రఫీ చేయించుకోమని సూచించారు. నేను మొదట ఇది గ్యాస్ నొప్పని భావించాను. ఒకవేళ అదీ కాకపోతే యూరిన్ ఇన్‌ఫెక్షన్ ఉంటుందని అనుకున్నాను. కానీ ఆ రెండు జరగలేదు. సోనోగ్రఫీ పరీక్షలో నా కిడ్నీ పక్కన పెద్ద చీముగడ్డ తయారైందని తేలింద’ని ఆమె చెప్పింది. వెంటనే దానికి చికిత్స తీసుకోకపోతే, ఆ గడ్డ పగిలి, అంతర్గత అవయవాలు దెబ్బతింటాయని డాక్టర్లు మీనాకి చెప్పారు. సిక్ లీవ్ తీసుకుని ఆపరేషన్ చేయించుకుంది. సకాలంలో తెలుసుకోవడం వల్ల పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డావని డాక్టరు అన్నారు. యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్



వల్లే గడ్డ ఏర్పడినట్లు తెలుసుకున్న మీనా పని ప్రదేశంలో తను, తనలాంటి వారు పడే ఎన్నో ఇబ్బందులపై మాట్లాడారు.

నీళ్లు తక్కువ తాగేవాళ్లం: గూడ్సు ట్రైన్ లోకో పైలట్‌గా మీనా సుదీర్ఘ పని గంటలు పనిచేస్తున్నారు. ‘బ్రేక్ లేకుండా 12 గంటలు పనిచేయాలి. ఈ సమయంలో మా సిబ్బందిలో ఎవరమూ వాష్‌రూమ్ ఉపయోగించుకునేవాళ్లం కాదు. యూరిన్ రాకుండా ఉండేందుకు నీళ్లు తక్కువ తాగేవాళ్లం. ఒకవేళ వెళ్లాల్సివచ్చినా, బలవంతంగా ఆపుకునేవాళ్లం. ఇలా చాలా సార్లు జరిగింది. ఇలా చేయడం వల్లే నేను ఇంత అనారోగ్యానికి గురయ్యాను. అయితే ఈ సమస్య నా ఒక్కదానిదే కాదు’ అంటున్నారు ఆమె.

ప్లాట్‌ఫామ్, రన్నింగ్‌రూమ్‌లోనే..:

ఉత్తరప్రదేశ్‌కి చెందిన సమీరా తాను ఎదుర్కొన్న సమస్యల గురించి ఇలా చెబుతోంది. ‘సాధారణంగా చాలా ట్రైన్లలో వాష్‌రూమ్ క్యాబిన్లు ఉండవు. ఒకవేళ ఉన్నా వాటిల్లో ఎక్కువ గంటలు నీటి సౌకర్యం ఉండదు. స్టేషన్లో కూడా మాకోసం స్పెషల్ వాష్‌రూమ్‌లు లేవు. అర్జంటుగా వెళ్లాల్సివచ్చినప్పుడు మేము స్టేషను ప్లాట్‌ఫామ్ లేదా రన్నింగ్ రూమ్ వరకు వెళతాం. అక్కడికి చేరుకోవడానికి సుమారు 5 నిమిషాలు పడుతుంది’ అని అంటోంది.



30 ఏళ్ల సమీర వివాహిత. పిల్లలను కనాలని ప్లాన్ చేసుకుంటోంది. ఈ సమయంలోనే ఆమె మొదటిసారి గర్భం దాల్చింది. పుట్టబోయే పండంటి బిడ్డ కోసం ఎన్నో కలలు కంది. అయితే విపరీత పనిగంటలు, ఒత్తిడి వల్ల మూడు నెలలకే ఆమె తన బిడ్డను కోల్పోయింది. ఇది ఒకటి, రెండు సార్లు కాదు. వరుసగా నాలుగైదు సార్లు జరిగింది. ఈ బాధ ఆమెని మానసికంగా కుంగదీసింది. ఇప్పుడు ఆరోసారి గర్భందాల్చినా ఆమె తీవ్ర భయందోళనల మధ్యే విధులకు హాజరవుతోంది.

ప్రత్యేక సదుపాయాలు లేవు: లోకోపైలట్ జూహీ కూడా తన అనుభవాన్ని ఇలా చెబుతోంది.. ‘పని ప్రదేశంలో మరుగుదొడ్ల సమస్య ప్రతి మహిళా ఎదుర్కొనే సాధారణ సమస్య. ఒక్క మరుగుదొడ్లే కాదు, ఏ పని చేయాలన్నా వారి శక్తికి మించి పనిచేయాల్సి వస్తుంది. మాల్స్, హొటల్స్, హాస్పిటల్స్, బట్టల దుకాణాలు వంటి తదితర సంస్థల్లో పనిచేసే మహిళల కోసం అక్కడ ప్రత్యేక సదుపాయాలంటూ ఏమీ ఉండవు. మా క్యాబిన్ నుండి కిందకి దిగడానికి మేము నిచ్చెనలు ఉపయోగించాల్సి వస్తుంది. అవి నేల నుండి చాలా ఎత్తుకి బిగించబడి ఉంటాయి. దీంతో మేము 3 నుండి 4 అడుగుల దూరం కిందికి, పైకి దుమకాల్సి వస్తుంది. ఒక్కోసారి గూడ్సు ట్రైను ప్లాట్‌ఫారమ్ దగ్గర ఆగదు.

అప్పుడు మా బాధ మరింత పెరుగుతుంది’ అని చెప్పిన జూహీ, గతేడాది తన క్యాబిన్ నుండి కిందికి దిగుతూ కాలు జారి పడిపోయింది. భుజాలకి తీవ్ర గాయాలయ్యాయి.

చికిత్స తీసుకుని విధుల్లో చేరినా లోకోపైలట్‌గా పనిచేసే శక్తి లేక ఆఫీసుపని చేస్తానని అభ్యర్థించింది. అయితే చాలా తక్కువ కాలంలోనే తిరిగి విధుల్లోకి చేరమని ఆమెపై ఒత్తిడి ఎక్కువైంది. ఈ పరిస్థితినే ఆమె తన మాటల్లో ఇలా చెబుతోంది.

‘చాలా మంది మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలని కోరుకుంటారు. కానీ పని చేసే చోట సరైన మౌలిక సదుపాయాలు లేక నానా యాతనలు పడతారు. మహిళలు పనిచేసే ప్రతి రంగంలోనూ ఆమెకంటూ ప్రత్యేక వసతులు కల్పించడం కనీస బాధ్యత’ అని జూహీ తన ఆవేదనను వ్యక్తపరిచారు.

ఇండియన్ రైల్వేస్‌లో మహిళా లోకోపైలట్లు 2000 మందికి పైగాఉన్నారు. వీరిలో అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న వారిలో అత్యధికులు యూరినరీ ఇన్‌ఫెక్షన్ల సమస్యతో బాధపడు తున్న వారేనని ఓ ప్రముఖ మీడియా సంస్థ చేసిన సర్వేలో తేలింది. అపరిశుభ్ర వాతావరణం వల్ల యూరిన్ ఇన్‌ఫెక్షన్, యుటైరన్ ఫైబ్రాయిడ్స్, అధిక రక్తపోటు,గర్భస్రావాలు తరచూ ఈ లోకోపైల ట్లు ఎదుర్కొంటున్నట్లు కూడా నివేదికలో స్పష్టమైంది. మీనా, సమీర, జూహీ.. మాత్రమే పని ప్రదేశంలో సమస్యలు ఎదుర్కొనడం లేదు. ఏరంగమైనా, ఏ స్థాయి ఉద్యోగమైనా ప్రతి మహిళా కనీస సౌకర్యాలు లేకతీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కానీ ఎక్కడో కొన్ని చోట్ల మాత్రమే ఆ సమస్యలు వెలుగులోకి వస్తాయి. సమస్యలపై స్పందించడంలో ఈ మహిళలు ఒకడుగు ముందుకు వేశారు. వీరు వేసిన బాట ఎంతోమందికి ఆదర్శం.

## స్విస్ లో బురఖా బ్యాన్

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడంనిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది. 2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది. బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య,కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదే శాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కారణాలతో పాటు ప్రకటనల ప్రయోజనాల కోసంవారికి ఈ ఆమోదం మంజూరు చేసింది. సెప్టెంబరు 2022లో కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖా వంటి ముఖ కవచాలను నిషేధించాలని స్విట్జర్లాండ్ పార్లమెంటు దిగువ సభ ఓటు వేసింది.

## సోషల్ మీడియాపై ఏపీ సర్కార్ నయా ప్రచారం

**గుంటూరు,తెలంగాణ దిశ:** సోషల్ మీడియాపై ఏపీ సర్కార్ నయా ప్రచారాన్ని ప్రారంభించింది. సోషల్ మీడియాను మంచికి వాడుదామంటూ భారీ హోర్డింగ్‌లతో ప్రజలకు పిలుపు ఇస్తుంది. మరోవైపు సినీ సెలబ్రిటీలు కూడా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉపయోగించుకోవాలని, అంతే తప్పా తప్పుడు ప్రచారంతో ఇతరుల పట్ల ద్వేషం ప్రదర్శించొద్దని కోరుతున్నారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం, విద్వేష, విషపూరిత రాతలు వద్దని కోరుతోంది. చెడు పోస్టులు చేయొద్దని విజ్ఞప్తి చేస్తోంది. అసత్య ప్రచారాలకు, దూషణలకు స్వస్తి పలుకుదా మంటూ ప్రజలకు పిలుపు ఇస్తోంది. సోషల్ మీడియాపై ప్రజల ను, నెటిజన్లను చైతన్యపరిచేలా పోస్టులు చేయాలని సూచిస్తోంది. సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ పలు నగరాల్లో భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు వెలిశాయి. అలాగే ఆటోలపై పోస్టర్లు అతికించి ప్రచారం చేస్తోన్నారు. చెడు వినొద్దు, చెడు చూడొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్‌తో సోషల్ మీడియాపై క్యాంపెయిన్ చేస్తోంది. త్రీ మంకీస్ బొమ్మకు ఫోర్త్ మంకీ చేర్చి చెడు పోస్టులు వద్దంటూ ఆసక్తికరంగా హోర్డింగులు ప్రభుత్వం పెట్టింది. పోస్ట్ నో ఈవిల్ (చెడు పోస్టు వద్దు) పేరుతో నాలుగో మంకీ బొమ్మతోభారీ హోర్డింగ్‌ల ఏర్పాటు చేశారు. మేక్ సోషల్ మీడియా ఎ పాజిటివ్ ఎక్స్ పీరియన్స్ పేరుతో ప్ర ధాన కూడళ్లలో హోర్డింగ్స్ పెట్టారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, విద్వేష, విషపూరిత రాతలు వద్దం టూ ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచికి, పాజిటివ్ అంశాలకు వేదికగా మార్చుదామని అనే స్లోగన్‌తో పిలుపు ఇస్తున్నారు. విజయవాడ– గుంటూరు దారిలో తాడేపల్లి హైవే వద్ద భారీ హోర్డింగ్‌ల పెట్టారు. రాజధాని అమరావతితో పాటు తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ప్రదర్శించారు. సోషల్ మీడియాలో విష ప్రచారాన్ని, వ్యక్తిత్వ హననాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం, ఈ తరహా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే బూతులు, మార్ఫింగ్‌లతో పోస్టుల పెట్టిన వారిపై ఇప్పటికే ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. సోషల్ మీడియాపై ప్రజలను, నెటిజన్లను చైతన్యపరిచేలా తాజాగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఈ క్యాంపెయిన్‌లో హీరో, హీరోయిన్ సినీ ప్రముఖులు భాగస్వామ్యం అయ్యారు. శ్రీలీల, అడవి శేషు, అఖిల్ తదితర నటీనటులు కూడా ప్రచారం చేస్తున్నారు. హీరోయిన్ శ్రీలీల వీడియో విడుదల చేశారు. “లైక్స్ కోసం, వ్యూస్ కోసమని తప్పుడు వార్తలను ప్రచారం చేయొద్దు. మీ వ్యూస్ కోసం ఇంకొకరిని యూజ్ చేసుకోవద్దు. అసత్య ప్రచారాలకు దూరంగా ఉందాం. సామాజిక బాధ్యత వహిద్దాం” అంటూ పేర్కొన్నారు. హీరో నిఖిల్ విడుదల చేసిన వీడియోలో “మనం ఒక వస్తువు కొనేటప్పుడు ఎలాగైతే ఎక్స్‌పైర్ డేట్ చూస్తాం.

కానీ సోషల్ మీడియాలో పోస్టు చేసేటప్పుడు అది నిజమా? కాదా? అని ఎందుకు చెక్ చేయం. ఎందుకంటే ఏమవుతుందిలే అనే క్యాజువల్‌గా తీసుకుంటాం. కానీ మీరు సరదాగా షేర్ చేసే ఆ ఫేక్ న్యూస్ కొన్ని జీవితాలను నాశనం చేస్తోంది. కనుక మీరు న్యూస్ షేర్ చేసేముందు, అది నిజమా? కాదా? అని ఒకసారి చెక్ చేసుకోండి. సోషల్ మీడియాను పది మందికి ఉపయోగపడేలా వాడుదాం. అంతేతప్ప ఇబ్బందిపెట్టేలా కాదు” అంటూ పేర్కొన్నారు. నటుడు అడవి శేషు విడుదల చేసిన వీడియోలో “ఏమ వుతుందిలే అనుకుని ఒక అమ్మాయి పోస్టు కింద చెడ్డ కామెంట్ పెడితే, అది చదివి వారు ఆందోళన చెందుతారు. ఏం కాదులే అనుకుని ఫేక్ న్యూస్ షేర్ చేస్తే, అదే నిజమని చాలా మంది అనుకుంటారు. సో కాస్తా ఆలోచిద్దాం. బాధ్యతగా ఫేక్‌న్యూస్‌షేర్ చేయొద్దు. చెడ్డ కామెంట్లు పెట్టొద్దు” అనిఅన్నారు. మరోవైపు జనసేన పార్టీ కూడా సోషల్ మీడియా వేదికగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.

**ఉద్యమం చేస్తున్నది ఎవరు:**

అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాను మంచి కోసం వాడుదాం అంటూ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ద్వారా చైతన్యం తెచ్చేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. చిన్న చిన్న పోస్టర్లు కాదు ఏకంగాపెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఫ్లెక్సీలు చర్చనీయాంశం అవుతున్నాయి. సోషల్ మీడియా వల్ల జరుగుతున్న అనర్థాలు.. మంచి కోసం ఎలా ఉపయోగించుకోవాలన్న చర్చ కూడా వస్తోంది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే.. వీటిని ఎవరు ఏర్పాటు చేశారనేదానిపై మాత్రం స్పష్టత లేదు.

సినిమా తారలతోనూ ప్రచారం చేయిస్తున్నారు. సలహాలు,నీతులు ఉరకనే చెబుతారు. భారీ హోర్డింగ్‌లకు వేలల్లో వసూలు చేస్తారు ఇలా అన్ని సిటీల్లో వేయాలంటే లక్షలు ఖర్చవుతుంది.

అయినా ఎవరూ ఖర్చుపెట్టి చెప్పరు. కానీ ఏపీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలవిషయంలోఎవరి పేర్లులేవు. ప్రభుత్వం ఏర్పాటుచేసిఉంటే జారీచేసిన వారు సమాచార, ప్రచార సంబంధాల శాఖఅని వేసుకునేవారు. కానీఅలా వేయలేదు.

## కొడాలి నాని అరెస్ట్ తప్పదా..?




**విజయవాడ,తెలంగాణ దిశ:** కొత్త సంవత్సరంలో మాజీ మంత్రి కొడాలి నాని అరెస్టు తప్పదని విశ్లేషణలు ఉన్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ఆయన ప్రధాన అనుచరుడిని గుడివాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన నుంచి కీలక వాంగ్మూలం సేకరించినట్లు సమాచారం. మాజీ మంత్రి కొడాలి నాని అరెస్టు తప్పదా? ఆయనను ఏ క్షణంలోనైనా పోలీసులు అరెస్టు చేస్తారా? ఆయన అనుచరుడు కీలక వాంగ్మూలం ఇచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. తాజాగా కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాలిని గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు షాపుపై పెట్రోల్ దాడి కేసులో కాళీ అరెస్టయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీ అజ్ఞాతం లోకి వెళ్లిపోయారు. ఈనేపథ్యంలో గుడివాడ పోలీసులు అస్సాం వెళ్లి మరి కాలిని రెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులో13మందిని అరెస్టు చేయగా.. వారంతా ఇప్పటికే నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. తాజాగా ఖాళీని అరెస్టు చేశారు. విచారణ చేపడుతున్నారు. అయితే తాను మాజీ మంత్రి కొడాలి నాని ఆదేశాల మేరకు అలా చేశానని కాళీ చెప్పినట్లు సమాచారం. దీంతో కొడాలి నాని చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో గుడివాడలో టిడిపి కార్యాలయం పై దాడి జరిగింది. ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావు పై కూడా దాడి జరిగింది. ఈ రెండు కేసుల్లో కాళీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. 13మంది వైసీపీ కార్యకర్తలు ఈ దాడిలో పాల్గొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసులో పురోగతి పెరిగింది. ఆ 13 మంది వైసీపీ కార్యకర్తల అరెస్టు జరిగింది. వారంతా ఇప్పుడు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పుడు సూత్రధారిగా భావిస్తున్న కాళీని సైతం అస్సాంలో అదుపులోకి తీసుకున్నారు గుడివాడ పోలీసులు. ఆయనను విచారిస్తున్నారు. ఎవరి ప్రమేయం ఉందా? ఎవరు ప్రోత్సహించారు? అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. 2022 డిసెంబర్ 26న వంగవీటి మోహన్ రంగా వర్ధంతి. గుడివాడలో కార్యక్రమాలు నిర్వహించేందుకు టిడిపి నేతలు సిద్ధమయ్యారు. అయితే డిసెంబర్ 25న టిడిపి నేత రావివెంకటేశ్వరరావుకు కొడాలి నాని ప్రధాన అనుచరుడు అయిన కాళీ ఫోన్ చేసి హెచ్చరించారు. రంగా వర్ధంతి నిర్వహిస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమాన్ని నిర్వహించి తీరుతామని రావి వెంకటేశ్వరరావు చెప్పగా.. చంపేస్తానని కాళీ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే రోజు వెంకటేశ్వరరావుకు చెందిన బట్టల దుకాణం పై కొడాలి నాని అనుచరులు పెట్రోల్ ప్యాకెట్లతోదాడిచేశారన్న ఆరోపణలు కూడా వినిపించాయి. ఈ క్రమంలోనే టిడిపి కార్యాలయానికి నిప్పంటించబోతుండగా పోలీసులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. వైసిపి హయాంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే అప్పట్లో పట్టించుకోలేదు. ఓటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కొడాలి నాని అనుచరులపై వరుసగా కేసులు నమోదు చేశారు. ఇటీవల 13 మందిని అరెస్టు చేయగా.. ప్రధాన అనుచరుడు కాళీ దొరకలేదు. తాజాగా అరెస్టు చేయగా.. ఈ మొత్తం ఎపిసోడ్లో కొడాలి నాని పాత్ర పై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అయితే కాళీ నుంచి కీలక వాంగ్మూలం తీసుకున్న పోలీసులు కొడాలి నానిని అరెస్టు చేయబోతున్నట్లు ప్రచారం నడుస్తోంది.

## పెరుగుతున్న.. భార్య.. బాధితులు..!



న్యూఢిల్లీ: దేశంలో భార్య బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. బెంగళూరులో టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన మరిచిపోక ముందే ఢిల్లీలోమరో భార్య బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఢిల్లీలో ప్రముఖ కేఫ్ యజమాని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం రేపింది. ఉడ్‌బాక్స్ కేఫ్ వ్యవస్థాపకుడు పునీత్ ఖురానా తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. . కళ్యాణ్ విహార్ ప్రాంతం మోడల్ టౌన్‌లో నివాసం ఉంటోన్న పునీత్.. తన గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. ఈ ఘటనపై కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పునీత్ ఖురానా,ఆయన భార్య మానికా జగదీశ్ పహ్వా మధ్య విడాకుల కేసు నడుస్తుండగా.. వ్యాపారం విషయంలో ఇద్దరి మధ్య గొడవలు నడుస్తున్నాయిఉడ్‌బాక్స్ కేఫ్ యాజమాన్యం విషయంపై పునీత్, మానికా మధ్య గొడవలు జరుగుతున్నట్టు పోలీసులు తెలిపారు. భార్య వేధింపులతోనే తమ కుమారుడు బలవన్మరణానికి పాల్పడినట్టు పునీత్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. పునీత్, మానికాకు 2016లో పెళ్లి జరిగింది. ఖురానా, మానికా మధ్య జరిగిన ఫోన్ సంభాషణకు సంబంధించిన 16 నిమిషాల ఆడియో క్లిప్ ఒకటి బయటకు వచ్చింది. ఈ ఆడియోలో ఇరువురిమధ్య బిజినెస్ ప్రాపర్టీ గురించి జరిగిన వాగ్వాదం రికార్డయ్యింది. ‘మనం విడాకులు తీసుకున్నాం.. కానీ, నేను ఇంకా వ్యాపార భాగస్వామినే.. నాకు రావాల్సిన మొత్తం చెల్లించాల్సిందే’ అని పునీత్‌ను మానికమె డిమాండ్ చేయడం స్పష్టంగా వినిపిస్తోంది. పునీత్ ఆత్మహత్య ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పునీత్ భార్యను విచారణకు హాజరుకావాలని నోటీసు పంపారు. తమ కుమారుడిని మానికా చాలా వేధించినట్టు పునీత్ పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం కావాలని వాళ్లు వేడుకుంటున్నారు. ఏడాది వరకు ఇద్దరు బాగానే ఉన్నారు. తరువాత గొడవలు ప్రారంభమయ్యాయి. తన బిడ్డను చాలా టార్చర్ చేసింది.. ఎంతో మానసిక వేదన అనుభవించాడు.. డబ్బుల గురించి , బిజినెస్ గురించి గొడవలుజరిగాయి.. అయితే తనకొడుకు ఎప్పుడు తన బాధను తమకు చెప్పలేదని తల్లిదండ్రులు చెప్పారు. తాము టెన్షన్ పడుతామని చెప్పేవాడు కాదు.. లోలోన చాలా బాధపడ్డాడని చెప్పారు. తన భార్య పెట్టే టార్చర్ భరించలేకే తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన కొడుకు మరణించాడు.. తమకు న్యాయం కావాలంటూ పునీత్ తల్లిదండ్రులు చెబుతున్నారు. డిసెంబరు మొదటి వారంలో బిహార్‌కు చెందిన అతుల్ సుభాష్.. బెంగళూరులో ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్య నికిత సింఘానియా, ఆమె కుటుంబసభ్యుల వేధింపుల కారణంగానే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు అతుల్ 24 పేజీల సూసైడ్ లెటర్ రాసి.. దానిని హైకోర్టు, తాను పనిచేసే ఆఫీసు, తల్లిదండ్రులకు మెయిల్ చేశాడు. న్యాయవ్యవస్థపై కూడా అతుల్ ఆరోపణలు చేయడం.. విడాకుల కేసు విచారించిన జడ్జి తనను రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్టు ఆరోపించాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలన రేపింది. ఈ కేసులో అతుల్ భార్య నికిత, ఆమె తల్లి, సోదరుడ్ని బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన మరవక ముందే ఢిల్లీలో పునీత్ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది.

# అద్దెకు హరితవనం






పచ్చని మొక్కలు నాలుగు ఉంటే%ా% ప్రతి లోగిలీ బృందావనమే! కానీ, మొక్కలు తెచ్చి పెంచే ఓపిక, వాటిని నిర్వహించే తీరిక ఎందరికి ఉంది? ఇలాంటి వారికోసమే మొక్కలు అద్దెకిచ్చే సేవలు మొదలయ్యాయి. ఈ కొత్తరకం విధానం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాల్లో జనాలను ఆకర్షిస్తున్నది. ఇంటిని అందంగా, చల్లగా మార్చే ట్రెండ్‌కు యువత గ్రీన్ కార్పెట్ పరచి స్వాగతిస్తున్నది. నచ్చిన మొక్కలను ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే చాలు.. మీ ఇంటికి చేరిపోతాయి. సీజన్ తర్వాత వచ్చి తీసుకెళ్తారు. నగరాల్లో ఊపందుకుంటున్న అద్దె మొక్కల సేవలు లాంటి వెబ్‌సైట్లు, స్థానిక నర్సరీలు అందిస్తున్నాయి. మొక్కల ఎంపికను బట్టి నెలకు రూ.200 నుంచి రూ.1000 వరకు కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. వినియోగదారులు కావాలనుకున్నప్పుడు వాటిని తిరిగి ఇచ్చేయొచ్చు. దీంతో స్థల సమస్య ఉండదు, నిర్వహణ భారమూ పడదు. పైగా ఈ మండువేసవిలో మీ లోగిలి పచ్చదనంతోపాటు చల్లదనంతో మురిసిపోతుంది. మొకలు ఇంటిని స్టయిలిష్‌గా మార్చడమే కాదు, గాలిని శుద్ధి చేసి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇంటి అందాన్ని రెట్టింపు చేసే జాస్మిన్, వక్క జాతి చెట్టు, వెదురు లాంటి మొక్కలను ఎక్కువగా అద్దెకు తీసుకుంటున్నారట. ఈ నయా ట్రెండ్‌కు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాల్లో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో చ%+తీవవలూఅజఅఅస్త్ర, చూశ్రీఖఊశీజవతీం% ట్యాగ్‌లతో రీల్స్ వైరల్ అవుతున్నాయి. మొకలతో అలంకరించిన ఇళ్లను యువత సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ ట్రెండ్‌ను బూస్ట్ చేస్తున్నారు. పర్యావరణహిత జీవనం, తకువ బడ్జెట్‌లో ఫ్యాషనబుల్ డెకర్ కోసం ఈ సర్వీస్ టాప్ చాయిస్‌గా నిలిచింది. హైదరాబాద్‌లో కొండాపూర్, మాదాపూర్ నర్సరీలు, కొన్ని గ్రీన్ స్టార్టప్‌లు ఈ సేవలను జోరుగా అందిస్తున్నాయి. అద్దెకు తరలివచ్చే వసంత సంతసాన్ని మనమూ ఆస్వాదిద్దాం.

# పాలు..లో పాలు!

పాలు.. చాలాకాలంగా ఆరోగ్యకరమైన ఆహారంలో ప్రధానమైనవిగా ఉంటున్నాయి. కాల్షియం, విటమిన్ డి లాంటి ప్రయోజనాలను శరీరానికి అందిస్తున్నాయి. అయితే, పాలలోనూ పలు లోపాలు ఉన్నాయని కొన్ని పరిశోధనలు తేల్చాయి. ముఖ్యంగా, మహిళల గుండె ఆరోగ్యంపై పాలు గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని హెచ్చరిస్తు న్నాయి. పులియబెట్టని పాలు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరిస్తున్నది. వీటిని ఎక్కువగా తీసుకునే మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదం పెంచుతుందని చెబుతున్నది. పురుషులతో పోలిస్తే పులియబెట్టని పాలు తీసుకునే మహిళలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 21% ఎక్కువగా ఉన్నదనీ తేల్చింది. బీఎంసీ మెడిసిన్‌లో ఇటీవల ప్రచురితమైన ఈ అధ్యయనం.. పాలలోని లోపాలను ఎత్తిచూపుతున్నది.అయితే, పెరుగు, యోగర్ట్ వంటి పులియబెట్టిన పాల ఉత్పత్తులు..ఈ విషయంలో ప్రయోజనకరంగా ఉన్నాయని చెబుతున్నది. ఈ అధ్యయనంలో భాగంగా పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకునే మహిళల ఆరోగ్య వివరాలను పరిశోధకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పులియబెట్టని పాలను రోజుకు 300 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువగా తీసుకునే మహిళల్లో కరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే అవకాశం ఉన్నదని తేల్చారు. ఈ పాల వల్ల ధమనులు ఇరుకుగా మారడం, గుండె కండరాలకు తగినంతగా రక్తం అందకపోవడం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని అంటున్నారు. వీరిలో కార్డియోమెటబాలిక్ ప్రొటీన్లు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయనీ, అవి మధుమేహం, గుండె వ్యాధులు రావడానికి కారణం అవుతాయని చెబుతున్నారు. దీర్ఘకాలంలో గుండెపోటుకూ దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. పులియబెట్టని పాలలో డీ-గెలాక్టోస్ అనే చక్కెర



ఉంటుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తోపాటు ఇన్‌ఫ్లమేషన్‌ను ప్రేరేపిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో హార్మోన్లలో తేడాలు, గట్ బ్యాక్టీరియా కారణంగా ఈ ప్రభావాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి ఈస్ట్రోజెన్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయి.

ధమనుల గోడ లోపల కొవ్వు, ఇతర పదార్థాలు పేరుకుపోయే పరిస్థితిని పెంచుతాయి. అదే సమయంలో పులియ బెట్టిన పాలతో ఈ సమస్య లేదట. అంతేకాకుండా పెరుగువంటి పదార్థాలు గుండెకు ప్రయోజనాలు అందిస్తాయని చెబుతున్నారు. గుండెకు రక్షణగా నిలిచే అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు పెరుగులో సమృద్ధిగా ఉంటాయి. లాక్టోబాసిల్లస్, బిఫిడోబ్యాక్టీరియం వంటి ప్రోబయోటిన్లు గట్ బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. గుండె జబ్బులకు కారణమయ్యే ఇన్‌ఫ్లమేషన్‌నూ తగ్గిస్తాయి.కాబట్టి మహిళలు పులియబెట్టిన పాలనే ఎక్కువగా తీసుకోవాలని పరిశోధకులు చెబుతున్నారు. డెయిరీ పాలకు బదులుగా.. బాదం, సోయా, ఓట్ పాలను ఎంచుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు.

# ఆత్మవిశ్వాసమే అసలైన ఆస్తి..

ఆత్మవిశ్వాసం.. పిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అసలైన ఆస్తి. కాన్ఫిడెంట్‌గా ఉంటేనే.. వారి భవిష్యత్తు బాగుంటుంది. ఎలాంటి సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ఎదుర్కొనే 'శక్తి' లభిస్తుంది. అయితే.. ఇది రాత్రికి రాత్రే వచ్చేదికాదనీ, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వారిపై వారికి నమ్మకాన్ని కలిగించాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. వారిపై మీరు చూపించే ప్రేమ, విశ్వాసం, ఇంట్లో వారిని ఎలా చూసుకుంటున్నారు? అనే విషయాలే.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయనీ అంటున్నారు.

చిన్నచిన్న విషయా ల్లో.. నిర్ణయాలను పిల్లలకే వదిలేయండి. బయటికి వెళ్లేటప్పుడు ఏ డ్రెస్ వేసుకోవాలో.. సాయంత్రం స్నాక్స్ కోసం ఏం సిద్ధం చేయాలో.. వారినే నిర్ణయించుకోమని చెప్పండి. వారి నిర్ణయాలను గౌరవించండి. ఈ చిన్న అలవాటే.. పిల్లల్లో సొంతంగా ఆలోచించుకొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో పెద్దపెద్ద నిర్ణయాలు సులువుగా తీసుకోగలిగే విశ్వాసాన్ని అందిస్తుంది.

చదువుల్లోనైనా, ఆటల్లోనైనా ఫలితం ఎలా ఉన్నా.. పిల్లల ప్రయత్నాన్ని ప్రోత్సహించండి. వారు ఎంత శ్రమిస్తున్నారనేదే ముఖ్యమని గ్రహించండి. చదువుల్లో గ్రేడ్‌లు తెచ్చుకోవడం.. ఆటల్లో కప్పులు కొట్టేయడం మాత్రమే 'విజయం సాధించినట్టు' కాదన్న విషయం వారికి బాల్యం నుంచే నేర్పించండి. ఓడిపోయినప్పుడు కూడా వారి వెన్ను తట్టండి. ఇలాంటి ప్రోత్సాహం.. పిల్లల్లో సానుకూల మనస్తత్వాన్ని పెంచుతుంది. ఎలా గెలవాలో.. సమస్యలు ఎదురైతే ఎలా పోరాడాలో వారికి నేర్పుతుంది.ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండలేమనే విషయాన్ని కూడా పిల్లలకు బోధపరుస్తుంది. పిల్లలు స్కూల్‌నుంచి వచ్చినప్పుడో.. మీరు ఆఫీస్‌నుంచి ఇంటికి వెళ్లినప్పుడో.. మీ చిన్నారులను దగ్గరికి తీసుకొని కౌగిలించుకోండి. దీనివల్ల వారు భావోద్వేగానికి లోనవుతారు. వారిలో ఆక్సి



టోసిన్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. వారి మానసిక స్థితిని మెరుగుపర్చడంలో ఇది సాయపడుతుంది. దాంతో పిల్లలు మానసికంగా మరింత బలంగా తయారవుతారు. రోజూ ఇలా చేయడం వల్ల పిల్లల్లో జీవితం పట్ల సానుకూల దృక్పథం పెరుగుతు ంది. ఏ సందర్భంలోనైనా కుటుంబం తనకు అండగా ఉంటుందనే భరోసా కలుగుతుంది. ఇంట్లో సురక్షితంగా ఉన్నామని భావించే పిల్లలు.. మరింత ఆత్మవిశ్వాసంతో పెరుగుతారు. ఒక చిన్న అభినం దన.. వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. చిన్న విజయమైనా.. మీ ప్రశంస పెద్దగా ఉండాలి. అప్పుడే.. వారిలో పదేపదే ప్రశంసలు పొందాలనే భావన కలుగుతుంది. మీ అభినందనలే.. వారిలో సృజనాత్మకతను వెలికితీస్తాయి. కాబట్టి, మీ పిల్లలు చేసిన ప్రతి మంచి పనినీ అభినందించండి. దీంతో వారు మరిన్ని మంచి పనులు చేయడానికి ఉత్సాహం చూపుతారు. ఆప్రయత్నంలో ఓడినా - గెలిచినా అ భినందిస్తే.. వారిని మరో ప్రయాణానికి ప్రేరేపిస్తుంది.

# జిడ్డును అడ్డుకోండి!



కొందరి చర్మం.. జిడ్డుగా ఉంటుంది. సెబమ్ గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇంకొందరిలో జన్యుపరంగా ఉంటే, మరికొందరిలో హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి.. ఇలా రకరకాల కారణాలతో 'జిడ్డు చర్మం' ఇబ్బంది పెడుతుంది. ఇక వేసవిలోనైతే చెమటతో కలిసి.. మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా.. 'జిడ్డు చర్మం' సమస్యలకు ఇట్టే చెక్ పెట్టొచ్చని అంటున్నారు సౌందర్య నిపుణులు. వేసవిలో చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ముఖ్యం. ఇందుకోసం రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఫలితంగా శరీరంలోని విష పదార్థాలు బయటికి పోవడంతోపాటు జిడ్డు కూడా తగ్గుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. నూనెలో వేయించిన పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్, పాల ఉత్పత్తులను తగ్గించాలి. తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి చర్మంలో నూనెల ఉత్పత్తిని నియంత్రించడంలో సాయపడతాయి.

చర్మం జిడ్డుగానే ఉంటుంది కాబట్టి వేసవిలో మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్ లోషన్స్ వాడాల్సిన అవసరం లేదని అనుకుంటే.. పొరపాటే! కాలానికి అనుగుణంగా ఉత్పత్తులను ఎంచుకోవాల్సిందే! అప్పుడే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆయిల్-ఫ్రీ, వాటర్ బేస్డ్ మాయిశ్చరైజర్స్‌ను వాడాలి. ఎస్పీఎఫ్ 30, అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్.. వీరికి మంచి ఎంపిక. ఇవి చర్మాన్ని రక్షిస్తూనే.. జిడ్డును అదుపులో ఉంచుతాయి. వారానికి ఒకసారైనా ముల్తానీ మట్టి, బెంటోనైట్ క్లే మాస్క్‌ను వాడాలి. ఇవి అదనపు జిడ్డును తగ్గించడంతోపాటు చర్మాన్ని శుద్ధి చేస్తాయి. ఎండకాలంలో ఎక్కువగా మేకప్ వేసుకోకపోవడమే మంచిది. అవసరం అనుకుంటే.. తక్కువగా, నాన్-ఆయిలీ ఉత్పత్తులనే ఎంచుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తే.. జిడ్డు చర్మం సమస్యను గణనీయంగా తగ్గించవచ్చు. ఎండకాలంలోనూ అందంగా మెరిసిపోవచ్చు.



## మామిడికి దూరంగా..

మామిడి పండ్లు. ఎన్నో ఆరోగ్య ప్రయోజ నాలతోపాటు మరెంతో రుచికరంగా ఉండే ఈ పండును ఇష్టపడని వారు ఉండరు. అయితే, కొందరికి మామిడి పండ్లు విషంతో సమానమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటివారు వీటికి దూరంగా ఉండటమే మంచిదని సలహా ఇస్తున్నారు.మధుమేహంతో బాధపడుతున్న వారు మామిడిపండును తక్కువగా తీసుకోవాలి. ఇందులో ఉండే ఫ్రక్టోజ్.. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెంచుతుంది.దీంతో వారి ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడుతుంది. ఇలాంటివారు డైటీషియన్ సలహా మేరకు, రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకుంటూ మామిడి పండ్లను తీసుకోవాలి. జీర్ణ సమస్యలు ఉన్నవారికీ ఈ పండు తినడం ఇబ్బందికరమే! మామిడి పండ్లు ఎక్కువగా తీసుకుంటే.. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి సమస్యలు వస్తాయి. మామిడిపండ్లకు పాలు కలిపి తయారుచేసే మ్యాంగో షేక్.. జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇక బరువు తగ్గాలని అనుకునేవారు కూడా మామిడిని పక్కన పెట్టేస్తేనే మంచిది. 100 గ్రా. మామిడి పండు తింటే.. 60-70 క్యాలరీలు శరీరానికి అందుతాయి. వీటితోపాటు ఇందులో అధికంగా ఉండే చక్కెర స్థాయిలు కూడా బరువును అమాంతం పెంచేస్తాయి. అలర్జీలు ఉన్నవారికి మామిడి పండు హాని కలిగిస్తుంది. దురదలు, వాపు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. మామిడిలో విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. 'హైపర్ విటమిన్ - ఎ'కు దారితీస్తుంది. దీనివల్ల వికారం, తల తిరగడం, తలనొప్పి లాంటి లక్షణాలను కలిగిస్తుంది. సమస్య మరింత ముదిరితే.. కాలేయంపైనా ప్రభావం చూపుతుంది.

# ఉధృతంగా వెనక్కి..



సమాజం అభివృద్ధి చెందే క్రమంలో ఎన్నో ఆచార వ్యవహారాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆచరణలో నిలవని ఆ 'తంతు'లన్నీ ఎప్పటి నుండో కనిపించకుండా పోయాయి. కొన్ని సమాజాల్లో తూతూ మంత్రంగా సాగుతూ, ఎప్పుడో ఒకప్పుడు అవి కూడా కనుమరుగయ్యే దశలో ఉన్నాయి. అలాంటి ఈ కాలంలో పశ్చిమ బెంగాల్‌లోని ఓ గిరిజన తెగ 250 ఏళ్ల క్రితం ఆచరించిన ఓ అనాగరిక వ్యవహారాన్ని పాలకులు నెత్తికెత్తుకున్నారు. మేమంటే మేము గొప్పగా జరిపిస్తామంటూ పోటీలు పడి మరీ దాన్ని నడిపిస్తున్నారు. సమాజాన్ని అభివృద్ధి పరచడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేని వారు సమాజాన్ని వెనక్కి నెట్టేసే పాఠ్యాంశాలతో దర్జాగా అక్కడ ఓ స్కూలు కూడా నడిపిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ కుర్మసాల్‌లో నిద్రాణంగా సాగే 'బ్రాహ్మణ్ బంధన్' అనే ఓ ఆచారం, ఇప్పుడు స్థానిక పండుగల్లో భాగంగా నిర్వహిస్తున్నారు. పురులియా నుండి మన్బజార్‌కి మూడు గంటల బస్సు ప్రయాణం చేస్తే కుర్మసాల్ గ్రామం చేరుకుం టారు. అక్కడ 300 కుటుంబాలు నివసిస్తున్నాయి. వారిలో 35 ముస్లిం కుటుంబాలు ఉన్నాయి. అక్కడ నిర్వహించే ఈ ఆచారం ఏడాదికేడాది కొత్త రూపాలు సంతరించుకోవడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఎప్పటి నుండి అంటే : 2015 నుండి ఇది మొదలైంది. ఆచారం గురించి తెలుసుకునేముందు, ఈ గ్రామ వాస్తవ పరిస్థితిని పరిశీలించాలి. లెఫ్ట్‌ఫ్రంట్ కాలం నాటి ఏకైక ప్రాథమిక పాఠశాల ఇప్పుడు శిథిలావస్థకు చేరుకుంటోంది. ఉన్నతపాఠశాల, ఆరోగ్య కేంద్రం, బస్సు కనెక్టివిటీ లేక గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రవాణా కోసం గ్రామస్తులు రెండు కిలోమీటర్లు నడవాలి. వర్షపు నీరే వారికి జీవనాధా రం. ఈ కరువు ప్రాంతంలో తిండిగింజలు, కూర గాయ పంటలు ఎప్పుడూ ఎండిపోయే వుంటాయి.

తరతరాలుగా ఈ గ్రామంలోని హిందూ, ముస్లింలు నీరు, పండుగలు, కష్టాలు కలిసి పంచుకున్నారు. కానీ ఇప్పుడు అక్కడ ఏదో భిన్నంగా కనిపిస్తోంది. ఇంతకు ముందు ఎప్పుడూ లేని ఏదో తెలియని ఉద్రిక్తత ఆ ప్రాంతంలో నిద్రాణ స్థితి నుండి మేల్కొంటోంది. గిరిజన జనాభాలో ఒకప్పుడు ఆచరించే ఈ నిద్రాణమైన ఆచారం దశాబ్దకాలంలో కొత్త పుంతలు తొక్కింది. కులతత్వ ధోరణిని పెంచేలా రాజకీయ జోక్యం పెరిగింది.

బెంగాలీ సంవత్సరం చివరి రోజు అయిన చైత్ర సంక్రాంతి నాడు కూర్మసోల్, పొరుగు గ్రామాల బ్రాహ్మణేతరులు సాష్టాంగ నమస్కారాలు చేస్తూ బ్రాహ్మణ పూజారికి మార్గంలా కాళ్లు, చేతులు వెనక్కి వంచి భూమిపై ఆనించి సిద్ధంగా ఉంటారు. వారిపై అంటే కింద ఉన్న మనుషుల గుండెలపై కాలు, నేలని తాకకుండా పూజారి నడుచుకుంటూ వెళతాడు. ఆ పాద స్పర్శ కోసం పసిపిల్లలను ఆ దారిలో పడుకోబెట్టడం కూడా చేస్తారు. ఈ మొత్తం తంతు సుమారు గంటపాటు జరుగుతుంది. ఇలా చేస్తే రాబోయే కొత్త సంవత్సరమంతా వారికి మంచే జరుగుతుందని గ్రామస్తులు నమ్ముతారు.

వారం క్రితం ఈ తంతు ఎలా జరిగిందంటే..: ఈ ఏడాది ఏప్రిల్ 14న జరిగిన ఈ ఆచారాన్ని చూసేందుకు, పాల్గొనేందుకు 18 గ్రామాల ప్రజలు హాజరయ్యారు. పూజారి నడిచేందుకు 200 మంది గిరిజనులు చెరువులో స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి, తమ శరీరాలతో మార్గాన్ని సిద్ధం చేశారు. చెరువులో స్నానం చేసి వచ్చిన పూజారి, వారిపై నడుస్తున్నప్పుడు చుట్టూ ఉన్న జనం వెర్రిగా కేకలు వేశారు. చప్పట్లు కొట్టారు. అయితే ఈ ఆచారంలో పాల్గొన్న యువకుల్లో కొంతమంది దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

'ఎప్పుడో తాతముత్తాతల కాలం నాటి ఈ ఆచారం ఇప్పుడు కూడా పాటించడం ఏంటి? ఒకవేళ మేము దీన్ని వ్యతిరేకించి పాల్గొనకపోతే సమాజం నుండి మమ్మల్ని దూరం పెడతారు. కాబట్టి ఇష్టం లేకపోయినా ఇందులో పాల్గొనాల్సి వస్తోంది' అని పూజారి నడిచేందుకు సిద్ధమైన కొంతమంది యువకులు చెప్పారు.

రాజకీయ జోక్యం: ఈ మొత్తం తంతు ఇప్పుడు రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒకదాన్ని 0తృణమూల్ కాంగ్రెస్, రెండోదాన్ని బిజెపి నిర్వహిస్తున్నాయి. 250 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ క్రతువులో మహిళల సంఖ్య అంతంతమాత్రంగానే కనిపిస్తున్నా పురుషుల్లో మాత్రం ఇదొక క్రేజ్‌లా మారిపోయింది. ప్రతి కుటుంబం నుండి ఒకరు తప్పనిసరిగా ఇందులో పాల్గొంటున్నారు. 2017 నుండి బిజెపి ఈ ఉత్సవంలోకి ప్రవేశించింది. అప్పటి నుండే ఇక్కడ ఘర్షణలు జరగడం మొదలైంది. ఉత్సవం కూడా రెండుగా చీలిపోయింది. అయితే దీన్ని నిస్సిగ్గుగా సమర్థించుకునే బిజెపి పెద్దలు ఏమన్నారంటే, 'మేము సనాతన విలువలను కాపాడుతున్నాం. సమాజ శ్రేయస్సు కోసం ఈ సంప్రదాయాన్ని చేస్తున్నాం. సనాతన విశ్వాసులకు ఈ మతపరమైన ఆచారాన్ని అనుసరించమని ప్రోత్సహిస్తున్నాం' అని బిజెపి తరపున జాతర నిర్వహించే ఓ విశ్వాసకుడు ఎంతో బలంగా తన ధోరణిని చెప్పాడు.ఆర్ఎస్ఎస్ పాఠాలతో స్కూలు: అనాదిగా నిమ్నవర్గాలను అణిచివేసే ఈ బ్రాహ్మణ ఆధిపత్య ధోరణిని ఇంత పెద్దఎత్తున విస్తరించడం వెనుక ఆధ్యాత్మిక గురువు స్వామి జపానంద స్థాపించిన కూర్మసోల్ శారద విద్యాపీఠ్ పాఠశాల ప్రభావం కూడా ఉంది. ఈ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ రూపొందించిన పాఠ్యాంశాలు బోధిస్తారు. గ్రామంలో ఉన్న ఏకైక ప్రభుత్వ బడి మూతబడడంతో గ్రామస్తులు ఈ స్కూలుకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.స్కూలు నిర్వహణపై గ్రామంలోని ఓ యువకుడు మాట్లాడుతూ, 'శారదా పీఠాన్ని పిల్లల బ్రెయిన్ వాష్ చేసే కేంద్రంగా వినియోగిస్తున్నారు. దళితులను బ్రాహ్మణుల కాళ్లకింద ఉంచే వ్యవస్థగా చిత్రీకరిస్తున్నారు. ఇది ఒక్క కూర్మసోల్‌లోనే కాదు, చుట్టుపక్కల గ్రామాలకు కూడా వ్యాపించింది. శారదాపీఠాన్ని అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేస్తున్నారు. నెమ్మదిగా బిజెపి తన స్థావరాన్ని ఇక్కడ పదిల పర్చుకుంటోంది. ఆ మాయలో గ్రామంలోని యువత పడిపోతున్నారు. నేను మాత్రం దాన్ని నుండి జాగ్రత్త పడుతున్నాను' అని కాంతిప్రసాద్ అనే ఓ యువకుడు ఎంతో ఆవేశంగా చెప్పాడు. ఒకప్పుడు చాలా మామూలుగా :ఈ క్రతువును తరతరాలుగా చూస్తున్న గ్రామపెద్ద కూడా దీనిపై అసహనం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడు తూ 'ఈ సాంప్రదాయం చాలాపాతది. నా బాల్యంలోఇదిచాలా మా మూలుగా కనిపించేది. కానీ ఇప్పుడు మాత్రం ఆర్భా టాలు, డప్పులు, లైట్లు, ఖర్చు కనిపిస్తున్నాయి. దీనివెనుక ఏవో అదృశ్య చేతులు ఉన్నాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215